# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 134 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 04 జులై 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 134 04-07-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




జులై 10న 'తల్లికి వందనం' రెండో విడత నగదు

ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్‌లో చేరిన వారికి కూడా

- మిగతా 2 లో..

## బనకచర్ల ప్రాజెక్టుతో..

# ఎవరికీ నష్టం లేదు..

**కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారు.**

**వృథా అవుతున్న గోదావరి నీళ్లు వాడుకోవాలన్నదే మా ఉద్దేశం**

**ప్రెస్‌మీట్‌లో సిఎం చంద్రబాబు**

కుప్పం, జులై 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



కుప్పంలో రెండోరోజు సీఎం చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో సిఎం చంద్రబాబు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదని.. కొందరు అనవసరంగా రాజకీయం చేస్తున్నారన్నారు. వృథా అవుతున్న గోదావరి నీళ్లు వాడుకోవాలన్నదే మా ఉద్దేశమని.. ఏటా సగటున 2 వేల టీఎంసీల నీళ్లు వథాగా సముద్రంలోకి పోతున్నాయని తెలిపారు. వృథా అవుతున్న నీటిని వినియోగించుకునేందుకే బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తున్నామని.. ఎగువ ఉన్న తెలంగాణ వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుంటే నేను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదన్నారు. నీటి సమస్య పరిష్కారం అయితే తెలుగు ప్రజలు బాగుంటారని అభిప్రాయపడ్డారు. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం మాది..

- తరువాయి 2లో..



## యశోదా హాస్పిటల్‌కు

# కేసీఆర్.. !

హైదరాబాద్ జులై 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

హైదరాబాద్ : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరారు. ఆరోగ్య సమస్యల కారణంగా వైద్య పరీక్షల కోసం ఆయనను

2 లో..

## టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను

# ప్రారంభించిన సీఎం చంద్రబాబు

కుప్పం, జులై 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



కుప్పం : ఏపీలో ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రారంభించారు. ప్రముఖ సంస్థ టాటా సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం, ప్రజల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచి, వైద్య సేవలను మరింత సులభతరం చేయనుంది. ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పం ఏరియా ఆస్పత్రితో పాటు 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), 92 గ్రామ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించారు. దీనివల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. సకాలంలో వ్యాధి నిర్ధారణ, స్పెషలిస్ట్ వైద్యుల అపాయింట్‌మెంట్‌లు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి సేవలను ఈ కేంద్రం అందిస్తుంది. అలాగే అవసరమైన సందర్భాల్లో రోగులకు వర్చువల్ విధానంలోనే వైద్య నిపుణులతో మాట్లాడించి చికిత్స అందించే సౌకర్యం కూడా ఉంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలను, ప్రైవేటు ఆస్పత్రులను కూడా ఈ నెర్వ్ సెంటర్ ద్వారా అనుసంధానించుకునే అవకాశం కల్పించారు. స్క్రీనింగ్ టెస్టుల నుంచి చికిత్స అనంతర ఫాలో-అప్‌ల వరకు అన్ని సేవలు ఒకేచోట లభిస్తాయి.ప్రస్తుతం మొదటి దశలో కుప్పంలో ప్రారంభమైన ఈ సేవలను, రెండో దశలో చిత్తూరు జిల్లా అంతటికీ, మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంతో ప్రజారోగ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.



## హైదరాబాద్‌కు ప్రపంచ

# నగరాలతోనే పోటీ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్**

**వందేళ్ల లక్ష్యంతో 'విజన్-2047' ప్రణాళికను రచిస్తున్నామన్న ప్రభుత్వం**

**పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ**

**తయారీ రంగంలో 9 శాతానికి పైగా వృద్ధి సాధించామన్న మంత్రి శ్రీధర్ బాబు**

**15 రోజుల్లోనే పరిశ్రమల అనుమతులు మంజూరు చేస్తున్నామని వెల్లడి**

హైదరాబాద్ జులై 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలంగాణ రాజధాని హైదరాబాద్ దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదని, ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే వందేళ్లను దృష్టిలో ఉంచుకుని

- తరువాయి 2లో..



## నిండుకుండలా

# తుంగభద్ర..

## 12 గేట్ల ఎత్తివేత

కర్ణాటక ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల మూలంగా తుంగభద్ర జలాశయం నిండుకుండను తలపిస్తుంది. ఈ క్రమంలో డ్యాంలో కనిష్ఠ స్థాయిలో నీటిని నిలువచేసుకొని 12గేట్ల ద్వారా 35వేల క్యూసెక్కులకు పైగా నీటిని దిగువ తుంగభద్ర నదిలోకి వదులుతున్నారు. తుంగభద్ర జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులకు గాను 1625.53 అడుగులుగా ఉంది. ఇక జలాశయంలో 105.788 టీఎంసీలకు గాను 78.239 టీఎంసీలో నీరు నిల్వ ఉంది. ఇక జలాశయంకు 28,500 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా ఉంది.

## పోలవరం వద్ద గోదావరి

# ఉగ్రరూపం..



- నీట మునిగిన ఆలయ మార్గం
- ఎగువ వర్షాలతో పోలవరం ప్రాజెక్టు వద్ద పెరుగుతున్న గోదావరి
- 48 గేట్ల ద్వారా లక్ష క్యూసెక్కులకు పైగా నీటి విడుదల
- నీట మునిగిన మహానందీశ్వర ఆలయానికి వెళ్లే దారి
- స్పిల్‌వే ఎగువన 27 మీటర్లు దాటిన నీటిమట్టం
- ముంపునకు గురవుతున్న పోలవరం, గూటాల మధ్య ఇసుక తిన్నెలు

అమరావతి జులై 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ప్రవాహం క్రమంగా పెరుగుతుండటంతో ప్రాజెక్టు వద్ద నీటిమట్టం

- తరువాయి 2లో..



## చికాగోలోని నైట్ క్లబ్‌లో

# కాల్పులు..

# నలుగురు మృతి

**చికాగో :** చికాగోలో నైట్‌క్లబ్‌లో జరిగిన కాల్పుల ఘటనలో నలుగురు మరణించారు. మరో 14మందికి తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు గురువారం తెలిపారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని అన్నారు. చికాగోలోని రివర్‌నార్త్ పరిసరాల్లోని నైట్‌క్లబ్‌లో బుధవారం సాయంత్రం కాల్పులు జరిగాయి. ఒక రాపర్ ఆల్బమ్ విడుదల కోసం రెస్టారెంట్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే సమయంలో లాంజ్ వెలుపల కాల్పులు జరిగినట్లు మీడియా నివేదించింది. బయట నిలబడి ఉన్న వారిపై వాహనంలో వెళ్తూ కాల్పులు జరిపారని, ఆ వాహనం వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయిందని పేర్కొన్నాయి. కాల్పుల్లో గాయపడిన అనేకమందిని అత్యవసర విభాగంలో చేర్చినట్లు నార్త్ వెస్ట్రన్ మెడిసిన్ ప్రతినిధి క్రిస్ కింగ్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎవరినీ అదుపులోకి తీసుకోలేదని పోలీసులు తెలిపారు.

## వైయస్ జగన్‌ను కలిసిన

# మాజీ ఎమ్మెల్యే వంశీ

**కష్టకాలంలో అండగా నిలిచినందుకు ధన్యవాదాలు**



తాడేపల్లి జులై 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే వంశీ కృతజ్ఞతలు తెలిపారు. తాడేపల్లి నివాసంలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దంపతులు వైయస్ జగన్‌ను కలిశారు. కష్టకాలంలో అండగా నిలిచినందుకు వైయస్ జగన్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. కాగా, కూటమి ప్రభుత్వం వల్లభనేని వంశీపై 11 అక్రమ కేసులు నమోదు చేసింది. ఫిబ్రవరి 16న ఏపీ పోలీసులు వల్లభనేనిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. నాటి నుంచి 140 రోజుల పాటు జైలులో ఉన్న వల్లభనేని అక్రమ అరెస్టులపై న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విచారణ చేపట్టిన నూజివీడు కోర్టు ఇళ్ల పట్టాల కేసులో బెయిల్ మంజూరైంది. దీంతో విజయవాడ సబ్ జైల్ నుంచి ఈ నెల 2వ తేదీ వంశీ విడుదలయ్యారు.

## ఏపీలోని పలు రైల్వే స్టేషన్‌లలో

# ఈగల్ తనిఖీలు

- భారీగా గంజాయి , డ్రగ్స్ స్వాధీనం
- పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- గంజాయ్, డ్రగ్స్ నిర్మూలనే ధ్యేయమన్న ఈగల్ చీఫ్

విజయవాడ జులై 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విజయవాడ - ఏపీలో డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ తెలిపారు. ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు డ్రగ్స్ రవాణాపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో, రైళ్లలో ఈగల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇతర రాష్ట్రాలకు కొరమండల్ రైల్లో తరలిస్తున్న గంజాయి చాక్లెట్లను, గంజాయినీ ఈగల్ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా రవి కృష్ణ మీడియాతో మాట్లాడుతూ, గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగు చేయిస్తున్నామని అన్నారు. ఏపీలో

- తరువాయి 2లో..



## కాళేశ్వరమే..

# శ్రీరామరక్ష..

## కవిత సంచలన కామెంట్స్

హైదరాబాద్ జులై 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు శ్రీరామ రక్ష అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. జీవధార కాళేశ్వరం పునాదులు తవ్విన నాటి నుంచే కొందరు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని, తెలంగాణకు ఎప్పటికీ కాళేశ్వరమే లైఫ్ లైన్ అంటూ కవిత పోస్ట్ పెట్టారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## పశుబలం తప్ప ఏం మిగిలింది?

ప్రపంచంలో కెల్లా గొప్ప ప్రజాస్వామ్యమని చెప్పుకునే అమెరికాకు పశుబలం తప్ప ఏం మిగిలింది? ప్రజాస్వామ్యం అనే మాటకు అంతర్జాతీయంగా వచ్చే మొదటి అర్థం, అంతర్జాతీయ చట్టాలను, నియమ నిబంధనలను, అంతర్జాతీయ వ్యవస్థలను గౌరవించటం. ఇతర దేశాలతో గల సంబంధాలలో ప్రజాస్వామికంగా వ్యవహరించటం. ఆ విధంగా ప్రపంచానికి ప్రజాస్వామిక ఆదర్శంగా నిలవాలి. కానీ అమెరికా వీటన్నిటినీ బాహాటంగా ఉల్లంఘిస్తూ వస్తున్నది. ఈ ధోరణి క్రమంగా పెరుగుతున్నది. అందుకు కారణం తన ఏకధృవ ఆధిపత్యానికి సవాళ్లు ఎదురవుతుండటం.

ఈ చర్చను ప్రస్తుతానికి ఇరాన్ అంశంతోనే మొదలుపెట్టి చూద్దాము. ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య కాల్పుల విరమణ జరగటమే కాదు, అసలు యుద్ధమే ముగిసిపోయిందన్నట్లు అధ్యక్షుడు ట్రంప్ ఘనంగా ప్రకటించిన తర్వాత, జూన్ 28న అన్న మాటలను గమనించండి 'యుద్ధంలో నాశనమైన ఇరాన్ అధినేత ఖొమైనీ, యుద్ధంలో తామే గెలిచామని మూర?ంగా ప్రకటిస్తున్నారు. మూడు అణు కేంద్రాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి.

యుద్ధ సమయంలో దాక్కున్న ఆయన అమెరికా, ఇజ్రాయెల్ సేనల చేతిలో నీచమైన చావు చావకుండా నేనే కాపాడాను. టెహ్రాన్ దిశగా భారీ సంఖ్యలో వెళు తుండిన ఇజ్రాయిల్ విమానాలను తిప్పించాను. ఆ దాడి జరిగితే అక్కడ వేలాదిమంది చనిపోయేవారు. అయినప్పటికీ ఇరాన్ అధినేత నాకు కృతజ్ఞతలు చెప్పలేదు. పైగా తామే గెలిచామంటున్నారు. ఇరాన్ అణు పరిశోధనలు తిరిగి ప్రారంభిస్తే మళ్ళీ బాంబులు వేయిస్తా. ఇరాన్‌పై ఆంక్షలను సడలించాలనుకున్నాను గాని ఇక ఆ పని చేయను.'

కేవలం ఈ మాటలను విశ్లేషిస్తే చాలు అతి గొప్ప ప్రజాస్వామ్య దేశం అంతర్జాతీయ చట్టాలను, నియమ నిబంధనలను, అంతర్జాతీయ వ్యవస్థలను ఏ విధంగా గౌరవిస్తున్నదో తెలిసేందుకు. ప్రజాస్వామికంగా పెద్దమనిషి తరహాలో వ్యవహరించేందుకు ట్రంప్‌కు ఏమీ లేదు.

బాంబులు తప్ప, పశుబలం తప్ప. విషయాన్ని సూటిగా మరొకమారు చెప్పుకోవాలంటే కళ్లెదుట కనిపిస్తున్నవి కొన్ని ఉన్నాయి. అణువ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ)లో స్వచ్ఛందంగా భాగస్వామి అయిన ఇరాన్‌కు ఆ సంస్థ నిబంధనల ప్రకారం శాంతియుత ప్రయోజనాల కోసం అణు ఇంధన శుద్ధికి పూర్తి హక్కు ఉంది.

వారు ఆ ప్రకారం కట్టుబడటమే కాక, మారణాయుధాల తయారీ ఇస్లాం బోధనలకు విరుద్ధం కనుక ఆ పని చేయబోమంటూ ఫత్వా సైతం జారీ చేసుకున్నారు. వారు నిబంధనలను ఉల్లంఘించలేదని అణుశక్తి పర్యవేక్షణ సంస్థ (ఐఏఈఏ) స్వయంగా చెప్తున్నది. కాదు, కొద్ది వారాలలోనే బాంబులు తయారు చేయనున్నారు అంటూ ఇజ్రాయిల్ అనే శత్రుదేశం పాతికేళ్లుగా ఆరోపిస్తూ వస్తున్నది. అమెరికా దానికి వత్తాసు పలుకుతోంది.

ఇజ్రాయిల్ కుప్పలుగా తయారు చేసుకున్న అణ్వస్త్రాలను గురించి అమెరికా సహా నాటో కూటమి దేశాలు ఎన్నడూ పొరపాటున అయినా పల్లెత్తు మాట అనడంలేదు. ఒక యూఎన్ఓ సభ్య దేశం మరొక యూఎన్ఓ సభ్య దేశంపై అసత్యపు ఆరోపణలతో, సైనిక దాడి జరుపుతున్నా వ్యతిరేకించకపోవడం ప్రజాస్వామ్యమా? చివరికి తానే రంగంలోకి దిగి బాంబుదాడులు జరపడం ఏమిటి? కొన్ని యూరోపియన్ ప్రజాస్వామిక రాజ్యాలు అందుకు సహకరించటమేమిటి? ఇజ్రాయెల్ తన ఆత్మరక్షణ కోసం ఇదంతా చేస్తున్నది అంటున్న వారు, ఇరాన్ వల్ల ఏర్పడిన ముప్పు ఏమిటో, ఇరాన్ అణ్వాయుధాల తయారీ స్థాయికి వెళ్లిందన్న ఆరోపణలకు ఆధారాలేమిటో, తామందరూ సభ్యులైన యూఎన్ఓ అనే ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎప్పుడైనా చర్చించారా? వారు ఆ పని చేయలేదు, చేయరు కూడా. అమెరికన్ సామ్రాజ్యవాదం ఎల్లప్పుడూ నమ్ముకున్నది అంతిమంగా బల ప్రయోగాన్నే. ప్రస్తుత సందర్భం ఒక ఉదాహరణ మాత్రమే. ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఇందుకు అనేక దృష్టాంతాలు ఉన్నాయి. ఏ ప్రజాస్వామిక వ్యవస్థలతోనూ నిమిత్తం లేకుండా, కేవలం అసత్య ఆరోపణలతో ఈ చర్యలకు పాల్పడే అధికారం వారికి ఎక్కడి నుంచి వచ్చిందసలు? కనిపిస్తున్నదే, పశుబలం నుంచి వచ్చింది. ఆ బలానికి మూలాధారం సామ్రాజ్యవాద ప్రయోజనాలు. ఎటునుంచి, ఎటువంటి ఎదురు లేకుండా, ఏ అంతర్జాతీయ ప్రజాస్వామ్య వ్యవస్థలతో నిమిత్తం లేకుండా, మంచైనా, చెడైనా ఏకఛత్రాధిపత్యంగా సాగాలనే దురహంకారం. ప్రస్తుత యుద్ధ సందర్భంలో మొదటి నుంచి చివరి వరకు, పైన పేర్కొన్న ట్రంప్ మాటలతో సహా కనిపించేది అదే. యుద్ధంతో తక్షణ సంబంధం గల విషయాలు ఇవి కాగా, మౌలిక స్థాయి సంబంధాలు కలవాటిని చూద్దాం. మూలం ఎక్కడుంది? పాలస్తీనాను స్వతంత్ర దేశంగా ఏర్పడకుండా ఇజ్రాయిల్, అమెరికాలు మొదటి నుంచి అడ్డుకుంటుండడంలో ఉంది. అంతర్జాతీయ ప్రజాస్వామిక సంస్థలకు అమెరికా చేస్తున్న హాని గురించి పలు దృష్టాంతాలు ప్రస్తావనకు వస్తున్నాయి. పారిస్ పర్యావరణ పరిరక్షణ నిర్ణయాల నుంచి, అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ నుంచి ఉపసంహరించుకోవటాలు, అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్‌పై దాడి, పనామా కాలువను, గ్రీన్‌ల్యాండ్‌ను, కెనడాను ఆక్రమించుకోగలమని బెదిరింపులు, అంతర్జాతీయ చెల్లింపుల వ్యవస్థ (స్విఫ్ట్)తో పాటు డాలర్ శక్తిని ఆధారం చేసుకుంటూ తమకు నచ్చని దేశాలపై ఆంక్షలు, వందల కోట్ల డాలర్లను తమ బ్యాంకులలో స్తంభింప చేయటం, తమ నియంత్రణలోకి తీసుకొని మరెవరికో ఇవ్వటం వంటివన్నీ ప్రజాస్వామ్యమా? మొదట చెప్పుకున్నట్లు వీటికి ఆధారం అంతర్జాతీయ ప్రజాస్వామిక సంస్థల నియమ నిబంధనలు కాదు. వారికి మిగిలిన ఆధారం పశుబలం మాత్రమే.

## ఇజ్రాయిల్ దాడుల్లో 82 మంది పాలస్తీనియన్లు మృతి

టెల్‌అవీవ్ : గాజాపై బుధవారం రాత్రి ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడులు, కాల్పుల్లో 82మంది మరణించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. మృతుల్లో మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్న 38 మంది ఉన్నారని వెల్లడించింది. పాలస్తీనియన్లకు ఆహారం అందించేందుకు ఇజ్రాయిల్ మద్దతుతో కొత్తగా ప్రారంభమైన అమెరికా సంస్థ అయిన గాజా హ్యూమన్‌టేరియన్ ఫౌండేషన్ వెలుపల సాయం కోసం వేచివున్న ఐదుగురు మరణించగా, గాజాస్ట్రిప్‌లోని ఇతర ప్రదేశాలలో సహాయ ట్రక్కుల వెలుపల సాయం కోసం చూస్తున్న 33 మంది మరణించారని ఆరోగ్య శాఖ గురువారం తెలిపింది. బుధవారం రాత్రి, గురువారం ఉదయం జరిగిన వైమానిక దాడుల్లో 12 మంది మరణించారని, మువాసీ జోన్‌లో శిబిరాలపై జరిగిన దాడుల్లో 15మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ శిబిరాల్లో నిరాశ్రయులైన పలువురు పాలస్తీనియన్లు ఆశ్రయం పొందుతున్నారని అన్నారు. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న పాఠశాలపై కూడా దాడి జరిగిందని అన్నారు. గల్లంతైన 232 మంది సహా గాజాలో మరణించిన పాలస్తీనియన్ల సంఖ్య 57,000 దాటిందని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. వీరిలో అధికంగా మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. ఇజ్రాయిల్ దాడులు గాజాను శిథిలావస్థకు చేర్చాయి. అధికభాగం నేలమట్టమైంది. గాజాలోని 2.3 మిలియన్ల జనాభాలో 90శాతం కంటే ఎక్కువమంది నిరాశ్రయులయ్యారు. ఈ యుద్ధం గాజాలో మానవ సంక్షోభానికి కూడా దారితీసింది. లక్షలాది మంది ఆకలితో అలమటిస్తున్నారు.



## కుప్పంకు ఎయిర్ పోర్టు రానుంది...

### నియోజకవర్గంలో అన్నీ ఏసీ బస్సులే తిప్పుతాం: సీఎం చంద్రబాబు

- కుప్పం నియోజకవర్గ కార్యకర్తలతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం
- సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచారంపై కేడర్‌కు దిశానిర్దేశం
- పనులు చేయడమే కాదు, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం కూడా ముఖ్యం అని స్పష్టీకరణ
- టీడీపీకి నిజమైన బ్రాండ్ కార్యకర్తలేనని, వారి వల్లే పార్టీ నిలబడుతుందని వెల్లడి
- ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకునే నాయకులను ఉపేక్షించేది లేదని తీవ్ర హెచ్చరిక
- కుప్పంలో అన్నీ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు తిప్పుతామని హామీ



కుప్పం, జులై 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రభుత్వ పరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ఎంత ముఖ్యమో, వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పాలనతో పాటు పార్టీ కార్యక్రమాలకు తాను సమాన ప్రాధాన్యత ఇస్తున్నానని, ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు కూడా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. "సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచారం" అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, దీని ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని చంద్రబాబు తెలిపారు. "అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే, ఆ టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారుతున్నారేమో కానీ, కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు" అని అన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్లలో కోతలు విధించారని, కానీ తాము అర్హులందరికీ పెన్షన్లు అందిస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చంద్రబాబు వెల్లడించారు. భవిష్యత్తులో కుప్పంకు ఎయిర్‌పోర్ట్ రానుందని, నియోజకవర్గంలో కేవలం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులే నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 100 శాతం సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలని, మల్లప్పకొండ వంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హంద్రీ-నీవా జలాలతో కుప్పంలో కరవు అనే మాటే లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ప్రజలకు మేలు చేసే వారే తనకు దగ్గరగా ఉంటారని, ఎవరైనా ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుంటే వారిని నిర్మొహమాటంగా పక్కన పెడతానని స్పష్టం చేశారు. ఈ ఫార్ములా కేవలం కుప్పానికే కాదని, రాష్ట్రవ్యాప్తంగా వర్తిస్తుందని తేల్చిచెప్పారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం పూర్తి చేయాలని, పార్టీ పట్ల సానుకూల దృక్పథాన్ని పెంచాలని కార్యకర్తలకు ఆయన లక్ష్యం నిర్దేశించారు.

## జులై 10న 'తల్లికి వందనం' రెండో విడత నగదు

### ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్‌లో చేరిన వారికి కూడా

అమరావతి జులై 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం రెండో విడత డబ్బుల విడుదలకు డేట్ ఫిక్స్ అయింది. జులై 10న విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే లబ్ధిదారుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. తొలి విడతలో డబ్బులు రాని వారితో పాటు ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్‌లో చేరిన వారు**



**ఈ విడతలో లబ్ధి పొందనున్నారు. మొదటి విడతలో 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి పొందారు.**

ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ ఫస్టియర్‌కు అడ్మిషన్లు ఇంకా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది లబ్ధి పొందేందుకు వీలుగా జులై 10న మెగా పేరెంట్-టీచర్స్ సమావేశం జరిగే రోజు రెండో విడత నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకూ ఒకటో తరగతిలో 5.5 లక్షలు, ఇంటర్ ఫస్టియర్‌లో 4.7లక్షల మంది విద్యార్థులు చేరినట్లు తెలుస్తోంది. ఇంకా వారం సమయం ఉంది కాబట్టి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

## యశోదా హాస్పిటల్‌కు కేసీఆర్.. !

ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఆసుపత్రికి చేరుకున్న తర్వాత వైద్యులు కేసీఆర్ కు పూర్తి స్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, ఆయన రెగ్యులర్ చెకప్ కోసం వచ్చారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కేసీఆర్ ఆసుపత్రిలో చేరారనే వార్త బయటకు రావడంతో గులాబీ పార్టీ శ్రేణుల్లో కొంత ఆందోళన నెలకొంది.

## బనకచర్ల ప్రాజెక్టుతో.. ఎవరికీ నష్టం లేదు..

ఈ ఏడాది ఎన్నడూ లేనంతగా దిగుబడి వచ్చింది.. ఏ పంట పండిస్తే లాభదాయకమో ఆలోచిస్తున్నాం.. ఫుడ్ ప్రాసెసింగ్, ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నాం.. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు ఉండాలి.. ఆధునిక పద్ధతులతో వ్యవసాయంలో లాభాలు పెరుగుతాయన్నారు. సింగయ్య కుటుంబ సభ్యులు వైఎస్‌జగన్‌ను కలవడంపై సీఎం చంద్రబాబు స్పందించారు. తాను ఎప్పుడూ తప్పుడు ప్రచారం చేయలేదని అన్నారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని పేర్కొన్నారు. కారు కింద కార్యకర్త పడ్డా మానవత్వం చూపించలేదని విమర్శించారు. కుక్క పిల్ల మాదిరిగా సింగయ్యను పక్కన పడేశారు.. సింగయ్య కుటుంబసభ్యులను బెదిరించారు అని చంద్రబాబు పేర్కొన్నారు. కారు కింద పడిన వ్యక్తిని హాస్పిటల్ కి కూడా తరలించే ఓపిక లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని అన్నారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేయాలని చూస్తున్నారని తెలిపారు. నేర చరిత్ర కలిగిన వాళ్ళు రాజకీయం చేసుకొని వస్తున్నారని సీఎం అన్నారు. ఏమీ చేయలేని వల్లే శవరాజకీయాలు చేస్తుంటారని అన్నారు. తప్పుడు ప్రచారాలు తాత్కాలికం, చేసిన పనులు శాశ్వతం అన్నారు.

## హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ

అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నామని స్పష్టం చేశారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించారు. అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్కుతో పాటు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ విభాగాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఒక 'ఫ్యూచర్ సిటీ'ని అందిస్తోందని పేర్కొన్నారు. "రానున్న వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'విజన్-2047' ప్రణాళికను రూపొందించాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశీ కన్సల్టెంట్లు పని చేస్తున్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పించి, వారి వ్యాపారాలు లాభదాయకంగా సాగేలా చూసే బాధ్యత మాది" అని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అభివృద్ధిలో తెలంగాణ.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలతో పోటీ పడుతోందని తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తయారీ రంగం 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని వివరించారు. ప్రభుత్వం ఇటీవల గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ఆమోదించిందని గుర్తుచేశారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం 4,200 దరఖాస్తులు రాగా, వాటిలో 98 శాతం దరఖాస్తులను కేవలం 15 రోజుల్లోనే పరిష్కరించామని చెప్పారు. సింగిల్ విండో విధానం ద్వారా పారదర్శకంగా, వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## పోలవరం వద్ద గోదావరి ఉగ్రరూపం

గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద ఎగువన నీటిమట్టం 27.230 మీటర్లకు చేరగా, దిగువన 18 మీటర్లుగా నమోదైంది. పెరుగుతున్న వరదను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టుకు చెందిన 48 గేట్లను ఎత్తి, స్పిల్‌వే ఛానెల్ ద్వారా 1,13,436 క్యూసెక్కుల మిగులు జలాలను తిరిగి గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఈ వరద ప్రవాహం కారణంగా, మహానందీశ్వర స్వామి ఆలయానికి రాకపోకల కోసం నిర్మించిన రహదారి పూర్తిగా నీట మునిగింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా, పోలవరం, గూటాల గ్రామాల మధ్య ఉన్న ఇసుక తిన్నెలు కూడా క్రమంగా వరద నీటిలో మునిగిపోతున్నాయి. గోదావరికి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

## ఏపీలోని పలు రైల్వే స్టేషన్‌లలో ఈగల్ తనిఖీలు

ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి సరఫరా చేసిన అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. గంజాయి సప్లై చేస్తున్న వారిని గుర్తించి వారి ఆస్తులను అటాచ్ చేశామని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి అమ్మినా, కొన్నా, సప్లై చేసిన ఎవ్వరిని వదిలి పెట్టమని హెచ్చరించారు. గంజాయి, నిషేధిత డ్రగ్స్ సప్లై చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి సరఫరా చేసిన అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. గంజాయి సప్లై చేస్తున్న వారిని గుర్తించి ఆస్తులను అటాచ్ చేశామని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి అమ్మినా, కొన్నా, సప్లై చేసిన ఎవ్వరిని వదిలి పెట్టబోమని రవి కృష్ణ హెచ్చరించారు.. గంజాయిని రైళ్ల ద్వారా ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నట్లు గుర్తించామని చెప్పుకొచ్చారు. అర్పీఎఫ్, జీఆర్పీ, రైల్వే, ఈగల్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టిందని ఆకే రవి కృష్ణ వెల్లడించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

అమలాపురం
జులై 04,
శుక్రవారం 2025



# కూటమితోనే సంక్షేమ అభివృద్ధి ఫలాలు : ఎమ్మెల్యే అయితాబత్తుల





**ఉప్పలగుప్తం జూలై, 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు గ్రామలలో నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ టిడిపి కార్యక్రమాన్ని ఉప్పలగుప్తం మండలం, వానపల్లిపాలెం గ్రామంలో ప్రారంభించారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల నుండి సమస్యలను అడిగి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటల రామం, రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ లంకె భీమరాజు, మాజీ జెడ్‌పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ, వానపల్లిపాలెం టిడిపి గ్రామకమిటి అధ్యక్షులు బాపండు, పెయ్యల దుర్గారావు, రవణం మధు, చీకట్ల ఏసుబాబు,పెమ్మిరెడ్డి సత్యనారాయణ, మల్లాడి వెంకటరమణ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





## ఆర్టీసీ ఖాళీ స్థలాలకు టెండర్లు



**అమలాపురం, జూలై, 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆర్టీసీ బస్ స్టేషన్లలో వివిధ ఖాళీ స్థలములు ఒ.ఎస్.15 ప్రాతిపదికన టెండర్ల ఆహ్వానించినట్లు ఏపిఎస్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎస్.టీ.పి. రాఘవకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.కింద పేర్కొన్న ప్రాంతాల్లో ఉన్న ఏపిఎస్ ఆర్టీసీ ఆస్తులలో టెండర్లను ఆహ్వానిస్తున్నారు. 1.మండపేట– 726 చదరపు అడుగులు,2.అంబాజీపేట – మొత్తం 9148 చదరపు అడుగులుఈ టెండర్లకు సంబంధించిన ప్రీ–బిడ్ సమావేశం జులై 8 వ తేదీ ఉదయం 11:30 గంటలకు జిల్లా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ కార్యాలయం, రాజమండ్రిలో జరుగుతుంది.టెండర్లు సమర్పించాల్సిన తేదీ: 23.07.2025సమయం: ఉ. 10:30 గంటలకుస్థలం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, కార్యాలయం, విజయవాడ.వివరాలకు సంబంధించి మరింత సమాచారం ఏపిఎస్ ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌లో ( %ట్ట్రజూం://ష్ష్ష.ఖజూంటీఏశీఅశ్రీఅఅవ.అఅ%) లేదా సంబంధిత కార్యాలయంలో అందుబాటులో వుంచినట్లుగా తెలిపారు.

## 11 మంది హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత ఆస్పత్రికి తరలింపు



**పోలవరం, జులై 3(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

పోలవరం మండలం చేగొండపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 11 మంది విద్యార్థులు గురువారం అస్వస్థతకు గురయ్యారు. ఉదయం ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురి కాగా హాస్టల్ వార్డెన్ కుంజం సంకురుడు వారిని పోలవరం ప్రభుత్వ ఆస్పత్రికి వైద్య సేవల నిమిత్తం తరలించగా వైద్యాధికారి గుణశేఖర్ రక్తపరిక్షలు నిర్వహించిన వైద్యులు మలేరియా జ్వరాలుగా నిర్ధారించి వైద్యసేవలందించారు. మధ్యాహ్నం నుండి హాస్టల్లో ఉన్న మరో 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కాగా వారిని కూడా పోలవరం సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య సేవలందించారు. హాస్టల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో అస్వస్థతకు గురి కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యాల పట్ల తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. అధికారులు మలేరియా నివారణ కోసం నిర్వహించే మలాథియాన్ స్ప్రేయింగ్ పనులు రెండు విడతలు హాస్టల్లో చేయించారని హాస్టల్ వార్డెన్ తెలిపారు. హాస్టల్ పరిసరాలలో పరిశుభ్రత విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని మిగిలిన విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించి వైద్య సేవలందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పాస్టర్ల రీజినల్ కోఆర్డినేషన్ సమావేశం.




**రావులపాలెం: జూలై 03,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మండల పరిధిలోని రావులపాడు గ్రామంలో హోలీ టెంపుల్ ప్రార్థన మందిరం వద్ద గురువారం రీజినల్ జిల్లా పాస్టర్స్ కోఆర్డినేషన్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రీజినల్ చైర్మన్ పాస్టర్ జాన్ బాబు అధ్యక్షత వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాస్టర్లు, క్రైస్తవ సేవకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ బాబు మాట్లాడుతూ క్రైస్తవులు శాంతికాముకులని, ఏసు క్రీస్తు చూపిన ప్రేమ, క్షమ, శాంతి మార్గం ద్వారానే మేము నడుస్తున్నాం. మతాల మధ్య ఐక్యతను ప్రోత్సహించడమే మా లక్ష్యం. హింసను ప్రేరేపించడం గానీ, పరమతాలను కించపరచడం గానీ క్రైస్తవ మతానికి మనస్సులో లేదు అని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో దేశంలోని కొన్ని ప్రాంతాల్లో క్రైస్తవ మత బోధకులపై జరుగుతున్న దాడులను ఖండించారు. భారతదేశంలో క్రైస్తవులు ఎప్పటికీ హింసకు పాల్పడలేదని చరిత్రే చెబుతుంది. కానీ ఇలాంటి దాడులు జరగడం విచారకరం. ప్రభుత్వం క్రైస్తవుల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. క్రైస్తవ మత బోధన 1వ శతాబ్దం నుంచే భారతదేశానికి వచ్చిందని, బ్రిటిష్ కాలంలోనూ క్రైస్తవ సంస్థలు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. సమావేశంలో రీజినల్ సెక్రటరీ పాస్టర్ సువర్ణ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు రెవరెండ్ పి. అమృతరావు, దైవజనులు జయరాజు, ఎన్నోస్ పాల్, ఇతర మండల అధ్యక్షులు, పాస్టర్లు పాల్గొన్నారు.సమావేశం ఆధ్యాత్మిక చైతన్యాన్ని, మతసామరస్యాన్ని స్ఫూర్తిగా నిలిపేలా సాగింది.

## కూటమిది అభివృద్ధి, వైసీపీది విధ్వంసం.

### -లక్ష్మీపోలవరం పర్యటనలో ఎమ్మెల్యే బండారు.




**రావులపాలెం: జూలై 03, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విధ్వంసమే ఆలంబనగా పాలన సాగించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి, అభివృద్ధిని లక్ష్యంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు బహుముఖంగా గమనిస్తున్నారని స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గురువారం రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ప్రారంభంగా రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, అనంతరం గ్రామంలో ప్రజలతో మమేకమయ్యారు. ఇటీవల కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్థులతో చర్చించి, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏమాత్రం పురోగతి జరగలేదని విమర్శించారు. ఒక ఏడాదిలోనే పలు గ్రామాలు మౌలిక సదుపాయాలతో అభివృద్ధి బాట పడుతున్నాయి. ఇంటింటికీ వెళ్లి పాలన ఫలితాలను ప్రజలకు వివరించడం జరుగుతోందని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, హామీల అమలుపై ప్రజల నుంచి విరివిగా స్పందన లభిస్తోందని, పలువురు లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారని ఎమ్మెల్యే చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో భయభ్రాంతి వాతావరణం నెలకొంది. ఇప్పుడు శాంతి నెలకొంది. రాష్ట్రాన్ని గాడిలో పెట్టి వికాస దిశగా తీసుకెళ్తున్నాం అని బండారు స్పష్టం చేశారు.ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకుంటూ, ప్రత్యక్ష అనుభవాల ఆధారంగా పాలన నడిపేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శుక్రవారం 04 జూలై 2025

# సుపరిపాలనతో ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం..






**అమలాపురం, జూలై, 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు , సుపరిపాలన ద్వారా ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం అందిస్తోంది అని అమలాపురం పట్టణం 2, 3, 6 వ వార్డులలో కూటమి ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, %ణజమీా% చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కర్రి రామస్వామి, మాజీ %ూవీజ% చైర్మన్ చిక్కాల గణేష్, గంధం శ్రీను, దేశంనిడి శ్రీను, అశెట్టి అదిబాబు, మాజీ బొర్రా ఈశ్వరరావు, దున్నాల దుర్గా,గెల్లా మీనాకుమారి, మాకిరెడ్డి పూర్ణిమ, వలవల శివరావు, దున్నాల బాబీ, వంట్టెద్దు స్వామినాయుడు, యాళ్ల గంగాధరరావు, నల్లా మల్లిబాబు, నల్లా సుబ్బారావు, బోనం సత్తిబాబు, రేకపల్లి వరప్రసాద్, కుంచె రమేష్ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు






# సుపరిపాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి



**.అల్లవరం,జూలై, 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సుపరిపాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం, గూడల గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసిన గౌరవ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, %ణజమీా% చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, గుడాల టిడిపి గ్రామకమిటి అధ్యక్షులు పంపిరెడ్డి కాశీ, మాజీ %ఎజూజూ% బొర్రా ఈశ్వరరావు, వేగిరాజు వెంకటరాజు, నడింపల్లి సుబ్బరాజు, పచ్చిమాల ఏడుకొండలు, పోలిశెట్టి భాస్కరరావు, అల్లూరి గోపాలకృష్ణంరాజు, వస్క ఏడుకొండలు, తాటికాయల సుధీర్, పోలిశెట్టి నాయుడు, మూలపర్తి రమణ, అయితాబత్తుల శ్రీను, గేదడా శ్రీను, గోడి సత్తిబాబు, కొల్లు విష్ణుమూర్తి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు






# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం

### అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు




**అమలాపురం, జూలై, 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం రూరల్ మండలం, సమనస గ్రామం రంగాపురంలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటిని సమతూకంగా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వనీకే దక్కుతుంది అని ఎమ్మెల్యే అన్నారు , ప్రజలకు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలోని సంక్షేమ మరియు అభివృద్ధి వివరాలను ప్రజలకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి,ఎరుబండి వెంకటేశ్వరరావు,నడింపల్లి ఉదయ బాబు, మాజీ బొర్రా ఈశ్వరరావు, దంతులూరి వాసురాజు, జలదాని కాశి, మామిళ్ళపల్లి సుబ్బరాజు, సత్తి రామచంద్రరావు, కారెళ్ళ సూరిబాబు, కోడూరి రామ్మూర్తి, రాజులపూడి భీముడు, నడింపల్లి అర్జునవర్మ భూపతిరాజు లవవర్మ, అక్కిశెట్టి సత్తిబాబు, కరేళ్ల సత్తిబాబు, మంద గెద్దయ్య, దేవరపల్లి వీరేష్ కుమార్ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




### ఎమ్మెల్యే అయితాబత్తులను

# సత్కరించిన కత్తిమండ ప్రతాప్



**అమలాపురం, జూలై, 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంతర్జాతీయ శ్రీశ్రీ కూావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు డా. కత్తిమండ ప్రతాప్ అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును గురువారం ఘనంగా సత్కరించారు. ఆనందరావుకు పండిత షాలువ కప్పి మెమోంటోను అదజేసి ఘనంగా సన్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లా సతీష్, నల్లా నరసింహమూర్తి, బి వి వి సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు

# ప్రముఖ కవి డాక్టర్ నల్లా నరసింహామూర్తి రచించిన యోగా పుస్తకాని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



**అమలాపురం, జూలై, 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రముఖ కవి డా.నల్లా నరసింహమూర్తి రచించిన యోగా పుస్తకాని శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా. కత్తిమండ ప్రతాప్, బొల్లా సతీష్, నల్లా నరసింహమూర్తి, బి వి వి సత్యనారయణ, గోకరకొండ వాసు, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ ప్రతిభ పురష్కారం పొందిన డాక్టర్ బి.వి.వి సత్యనారయణను సన్మానించిన ఆనందరావు



**అమలాపురం, జూలై, 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రపంచ తెలుగు సాహితి సంబరాలలో జాతీయ ప్రతిభ పురష్కారం పొందిన డా బి. వి. వి సత్యనారయణ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొల్లా సతీష్, నల్లా నరసింహమూర్తి, డా. కత్తిమండ ప్రతాప్ మరియు తదితరులు పాల్గొన్నారు

# మెప్మా ఉద్యోగులకు ట్యాబ్‌లు పంపిణీ




**అమలాపురం, జూలై, 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం పట్టణం మున్సిపాలిటీ మెప్మా ఉద్యోగులు సీఈఓ లు మరియు ఆర్పిలకు ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

## సామాజిక మౌలిక సదుపాయాల కల్పనకు పశుసంవర్ధక శాఖ రూ. 80 వేల విరాళం.




ఏలూరు, జూలై, 03, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సామాజిక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రత్యేకంగా అభినందించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్స్ వైటల్ సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధికి పశు సంవర్ధక శాఖ ద్వారా విరాళంగా రూ. 80 వేల చెక్కును ఆశాఖ జాయింట్ డైరెక్టర్ పి. గోవిందరాజులు జిల్లా కలెక్టర్ వారికి అందజేశారు. స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. పి4 కార్యక్రమాన్ని అందిపుచ్చుకుని హాస్టళ్లు, భవిత కేంద్రాలు, క్రీడా సౌకర్యాలు తదితర కీలకమైన సామాజిక మౌలిక సదుపాయాల కార్యక్రమాలకు గణనీయమైన నిధులను సమీకరించాలనే దృఢ సంకల్పంతో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారి సూచనలతో సమిష్టి బాధ్యత మరియు స్ఫూర్తితో, పశు సంవర్ధక శాఖ సిబ్బంది స్వచ్ఛందంగా ఈ గొప్ప కార్యక్రమానికి కు రూ.80 వేలను చెక్ రూపంలో పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి కి అందజేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి ,సంక్షేమం - ఎమ్మెల్యే దాట్ల



కాట్రేనికోన, జూలై 3 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే 70 శాతం హామీలు నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదని ఎమ్మెల్యే దాట్ల అన్నారు."సుపరిపాలనలో తొలి అడుగు" డోర్ టు డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమం గురువారం కాట్రేనికోన మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వవిప్ ,ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) హాజరయ్యారు.కాట్రేనికోన కొత్తపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, గ్యాస్ రాయితీ ,మత్స్యకారులు సేవ లో వంటి సంక్షేమ కార్యక్రమాలు, సీసీ రోడ్ల నిర్మాణం, రోడ్ల ఆధునికరణ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి, అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ఈ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా డోర్ టు డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజలు యొక్క అభిప్రాయాలను వివిధ సంక్షేమ కార్యక్రమాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో దాట్ల పవన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, వెంట్రు సుదీర్, పి.ఎస్.ఎన్ రాజు, ఆకాశం శ్రీనివాస్, వాసంశెట్టి రాజేశ్వరరావు, విత్తనాల బుజ్జి, కముజు లక్ష్మీ రమణారావు, మాదే యోగేశ్వరి, సత్తాలప్రసాద్,గుత్తుల సూరిబాబు,సుంకర బుజ్జి, ఎస్వీఎస్ రవి వర్మ, బందారు ఏసు, గోడి వెంకట్రావు, రంగరాజు, జె. విజయ్ కుమార్,సత్తిబాబు,శ్రీనివాసరావు,వెంకటేశ్వరరావు,సత్యనారాయణ, వెంకటరమణ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు,బూత్ ఇన్చార్జిలు,కోఇంచార్జి లు క్లస్టర్, యూనిట్ ఇంచార్జి కో ఇంచార్జి, పలువురు కోటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో లిఫ్టులన్నీ మరుగున పడేసారు

### -భారీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు





పోలవరం, జులై 3(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైసీపీ పాలనలో లిఫ్టులన్నీ మరుగున పడేసారని రాష్ట్ర భారీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. గురువారం పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆయన పూజలు నిర్వహించి ప్రారంభించారు. తొలుత పట్టిసీమ ఎత్తిపోతల పథకం వద్దకు చేరుకున్న మంత్రికి ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, ప్రాజెక్టు ఎస్ఇ రామచంద్రారెడ్డి, ఇఇ యేసుబాబు పూలబొకేలతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యేలు, ట్రైకార్ చైర్మన్ పట్టిసీమ ఎత్తిపోతల పథకంలో ఆరు మోటార్లను శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి స్విచాన్ చేసి ప్రారంభించారు. అనంతరం తాడిపూడి ఎత్తిపోతల పథకాన్ని స్విచాన్ చేసి ప్రారంభిం చారు. అనంతరం ఇటుకలకోట సమీపంలో ఉన్న పట్టిసీమ ఎత్తిపోతల పథకం వద్ద విడుదలవుతున్న జలాల వద్ద పూజలు నిర్వహించి గోదావరికి చీర సారెలు సమర్పించి పుష్పాలతో పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 నుండి 2015 వరకూ ఐదేళ్ళ టీడీపీ పాలనలో 263 టిఎంసిలకు పైగా పోలవరం కుడికాలువ ద్వారా కృష్ణా డెల్టాకు సాగు నీరందించామన్నారు. అది శ్రీశైలం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం కంటే ఎక్కువని, ఇప్పటి వరకూ పట్టిసీమ ద్వారా 428 టిఎం సిల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు అందించామన్నామని తద్వారా 50 వేల కోట్ల ఆదాయం సాధించామన్నారు. గతంలో టీడీపీ పాలనలో 1,040 లిఫ్టుల ద్వారా సాగు నీరం దిస్తే, వైసీపీ పాలనలో నిర్వహణ లేకపోవడం వలన 450 లిఫ్టులు మరుగున పడ్డాయన్నారు. టీడీపీ పాలనలో పోలవరం ప్రాజెక్టుని 71 శాతం పూర్తి చేస్తే వైసీపీ హయాంలో కేవలం మూడు శాతం పనులు మాత్రమే చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే పోలవరం ప్రాజెక్టులో 6 శాతం పనులు పూరి బిచేశామని, వర్షాకాలంలో సైతం పనులు ఆగకుండా ఎగువ కాపర్ డ్యాంని బలోపేతం చేసేలా బట్రస్ డ్యాం నిర్మించామన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో అసలు డయాఫ్రం వాల్ ఉందో లేదో కూడా అప్పటి ముఖ్యమంత్రికి గానీ ఇరిగేషన్ మంత్రికి గానీ తెలియదని విమర్శించారు. వైసీపీ పాలనలో వారి నిర్లక్ష్యం వలన విధ్వంసమైన డయాఫ్రంవాల్ పనులు మొదలు పెట్టి 360 మీటర్ల మేర పనులు ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పురుషోత్తపట్నం ఎత్తి పోతల పథకాన్ని కూడా మోటార్లు ఆన్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు జలవనరులశాఖ అధికారులు, రాష్ట్ర సాగునీటి సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేశ్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ యార్లగడ్డ రవిబాబు, చలసాని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలి బడేటి చంటి




ఏలూరు, జూలై, 03, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏలూరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలనీ ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర-2047, పీ4, తదితర కార్యక్రమాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణయ్య మాట్లాడుతూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచంలోను, 2029 నాటికి దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణాంధ్రప 2047 కార్యాచరణ ప్రణాళిక ను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏలూరు నియోజకవర్గంలో ప్రతీ ఏటా 15 శాతం వృద్ధిరేటుతో కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏలూరు నియోజకవర్గంలో వ్యవసాయ, అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవా రంగాలలో వృద్ధిరేటు సాదించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఏలూరులోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమలు స్థాపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు నగరం పరిసరాలలో ఎన్నో ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయని, వాటిలో చదువుకున్న యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చేందుకు ఏలూరులో నైపుణ్యాభివృద్ధి కాలేజ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని, అదేవిధంగా ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఏలూరు నగరాన్ని పూర్తి పరిశుభ్రతతో కూడిన ఆహ్లాదకరమైన నగరంగా రూపొందించడానికి చర్యలు తీసుకోవాలని, నగరంలోని కెనాల్ కు ఇరువైపులా చెత్త లేకుండా ఉద్యానవనాలు పెంచి, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. ఏలూరు నగరంలో రోడ్లు, డ్రైనేజి వంటి కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై డివిజన్ల వారీగా నివేదిక సమర్పించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. పరిశ్రమలు, వివిధ వాణిజ్య సంస్థలు చెల్లించే కార్పొరేషన్ సామాజిక బాధ్యత నిధుల నుండి ఏలూరు నియోజకవర్గంలో తీసుకోవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ఏలూరు మార్కెట్ యార్డ్ వద్ద 50 కోట్లతో ప్రతిపాదించిన ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు, ఆశ్రమ ఆసుపత్రి నుండి కైకలూరు రోడ్డుకు అనుసంధానించే రోడ్ల నిర్మాణ పనుల ప్రగతి పై నివేదిక సమర్పించాలని ఆర్అండ్ బి అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఏలూరు నగరంలోని పేదలకు నిర్మించే గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలనీ, ఆయా కాలనీలలో రోడ్లు,త్రాగునీరు,డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖాధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. ఏలూరు నగరంలో అమృత్ 2. 0 మురుగువ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్ నిర్మాణం, త్రాగునీరు వనరుల పనులను వేగవంతం చేయాలన్నారు. పేదప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెంచడమే పీ4 పథకం లక్ష్యమని, ఏలూరు నియోజకవర్గంలో గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శకులు అనుసంధానించి, వారి ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్ పెదబాబు, డిప్యూటీ కమీషనర్ చంద్రయ్య, డిప్యూటీ ఇంజనీర్ సురేంద్రబాబు, సమగ్రశిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ పంకజ్ కుమార్, సిపివో వాసుదేవరావు, సోషల్ వెల్ఫేర్ జెడి వై. విశ్వమోహన్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీ. నర్సాపురం మండలంలోని కొన్ని ప్రాంతాల్లో పవర్ కట్

టీ. నర్సాపురం, జులై 3(తెలుగు రాష్ట్రం విలేఖరి):

శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు33/11 కె.వి పరిధిలో లైన్ పక్కన ఉన్న చెట్లు తొలగింపు నిమిత్తమై ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ప్రతి ఒక్కరు ఆ సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ సహకరించవలసిందిగా డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ గురువారం తెలిపారు. టి నరసాపురం మండలంలోని తిరుమల పేట మక్కినవారిగూడెం టీ నర్సాపురం సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ట్రీ నిర్వహించనున్నారని ఆయా సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని అన్నారు.

## జిల్లాలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ డా. రాయపాటి శైలజ.

### -ఏలూరు వన్ స్టాప్ సెంటర్ ను తనిఖీ చేసిన మహిళా కమీషన్ చైర్మన్.





ఏలూరు, జూలై, 03, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తూ బాధితులకు సత్వరమే న్యాయ పరిష్కారం జరిపేందుకు కృషి చేస్తామని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ డా. రాయపాటి శైలజ అన్నారు. గురువారం ఏలూరు జిల్లాలో మహిళా కమీషన్ చైర్మన్ విస్తృతంగా పర్యటించారు. హనుమాన్ జంక్షన్ లోని శక్తిసదన్, ముసునూరు గురుకుల పాఠశాలను పరిశీలించారు. అనంతరం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోవున్న వన్ స్టాప్ సెంటర్ ను తనిఖీ చేశారు. ప్రతి జిల్లాలో ఏర్పాటుచేసిన ప్రిమారిటల్ కమ్యూనికేషన్ సెంటర్ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. తదుపరి టిటిడి కళ్యాణమండపం వద్దనున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను సందర్శించారు. బాధిత మహిళల సహాయంకోసం ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ లో మెరుగైన సేవలు అందించాలని సంబంధిత అధికారులకు ఆమె దిశా, నిర్దేశం చేశారు. వన్ స్టాప్ సెంటర్ తనిఖీ సమయంలో సెంటర్ ద్వారా ప్రజలకు అందుతున్న వివిధ రకాల సేవలపై ఆమె ఆరాతీశారు. నమోదవుతున్న కేసుల రిజిస్టరు, వైద్య సదుపాయం, తదితర అంశాలను పరిశీలించారు. మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల హింసలపై ఒకేచోట అన్నిసేవలు అందించడానికి వన్ స్టాప్ సెంటర్ వెన్నెముకలాంటిదని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు అన్యాయం జరగకూడదనేదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. ఒకవేళ అన్యాయం జరిగితే దోషులకు అదే ఆఖరిరోజని ఆమె పేర్కొంటూ దోషులకు శిక్ష పడే విధంగా పోలీస్ వారికి కూటమి ప్రభుత్వం పూర్తి స్వచ్ఛనిచ్చిందన్నారు. సోషల్ మీడియా వేదికగాఎవరైనా మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే వారిపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళా సాధికారితే ధ్యేయంగా పనిచేస్తూ సమాజంలో మహిళలపై జరుగుతున్న వివిధ రకాల దాడులను, అఘాయిత్యాలను నిరోధించేందుకు కమీషన్ కృషి చేస్తుందన్నారు. వన్ స్టాప్ సెంటర్ ద్వారా సేవలు పొందేందుకు, ఫిర్యాదులు అందించేందుకు 181 హెల్ప్ లైన్ ను సంప్రదించవచ్చున్నారు. సమాజంలో యువతలు ఎక్కువగా మోసపూరిత మాటలు సోషల్ మీడియాకు ప్రభావితులై అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గృహహింస, వేదింపులు, మహిళల అక్రమ రవాణా, వరకట్న వేదింపులు, సైబర్ నేరాలు, కిడ్నాప్, బాల్యవివాహాలు, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. కేసులు తగ్గించే విధంగా సంబంధిత సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. హనుమాన్ జంక్షన్ లో శక్తిసదన్ లో వుండే బాధిత మహిళతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులతో మహిళా ఉపాధి అవకాశాలు, అవసరమైన సహాయం అందించడం జరుగుతుందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి. సుజాత, నోడల్ అధికారి స్వరాజ్య లక్ష్మి, సిడిపివో రాజశేఖర్, ఈవో మల్లిక, సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ నిర్మల, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. సుబ్బారావు, తహశీల్దారు గాయిత్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా నుండి గంజాయి, మత్తు పదార్థాలు రవాణా నిర్మూలనకు రైల్వే పోలీసులు, ఈగల్ టీం సంయుక్త ఆపరేషన్

ఏలూరు, జులై 3 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):

ఈగల్ టీం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి కృష్ణ జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఈగల్ టీం ఎస్పీ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఒరిస్సా రాష్ట్రం నుండి ఇతర ప్రాంతాలకు గంజాయి మత్తు పదార్థాల అక్రమ రవాణా నివారణ కొరకు రైళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఒడిశా నుండి గంజాయి, మత్తు పదార్థాలు రవాణా నిర్మూలనకు రైల్వే పోలీసులు, ఈగల్ టీం, జిల్లా పోలీసులు సంయుక్త ఆపరేషన్ గురువారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీం, గవర్నమెంట్ రైల్వే పోలీస్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, జిల్లా పోలీస్ సిబ్బంది సంయుక్త భాగస్వామ్యంతో ఆపరేషన్ విజయ్ కార్యక్రమాన్ని విస్తృతం చేశారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు ఒడిశా రాష్ట్రం నుంచి ఆంధ్ర ప్రదేశ్ మీదుగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్లో కోరమండల్ ఎక్స్ ప్రెస్ సహా పలు రైళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అధికారుల సమీక్ష, గంజాయి నిర్మూలన పురోగతిఈ తనిఖీలను ఈగల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి కృష్ణ పర్యవేక్షించారు. ఆయనతో పాటు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, ఈగల్ టీం ఎస్పీ నాగేశ్వరరావు, ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్ సూర్యచంద్రరావు ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ మరియు జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐ జి పి రవి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 21,736 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో డ్రోన్ మరియు శాటిలైట్ సర్వేల ద్వారా గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించామని వెల్లడించారు. 370 గ్రామాలలో 359 మందిపై నిఘా ఉంచి, 46 లక్షల హెక్టార్లలో ప్రజలు 22 రకాల ప్రత్యామ్నాయ పంటలను పండించుకోవడానికి వీలుగా 10,256 మంది రైతులకు 10,800 ఎకరాలలో విత్తనాలను సరఫరా చేసినట్లు వివరించారు. జిల్లాలో డ్రోన్ల వినియోగం ప్రజలలో గంజాయి సాగుపై భయాన్ని కలిగించిందని, డ్రోన్ కనబడితే పోలీసులు ఉన్నట్లేననే భావన ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.అల్లూరి సీతా రామరాజు జిల్లాలో గంజాయి పంటను



సమూలంగా నిర్మూలించి నప్పటికీ, ఒడిశా రాష్ట్రం నుండి రైళ్ల ద్వారా కొంత గంజాయి రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉందని, దీనిని అరికట్టేందుకు ఒడిశా నుండి వచ్చే ప్రతి రైలును, ఇతర రవాణా వాహనాలు రోడ్ మార్గాలలో భాగస్వామ్య సిబ్బందితో కలిసి నిరంతరం తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.చట్టపరమైన చర్యలు మరియు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 1972ను ఏర్పాటు చేశారని, ఈ నెంబర్కు సమాచారం అందిస్తే సంబంధిత వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని ఐ జి పి తెలిపారు. ఎన్ డి పి ఎస్ చట్టంలోని చాప్టర్ 5ఏ ప్రకారం ఆర్థిక దర్యాప్తులు కొనసాగిస్తూ, ఇప్పటికే 5 కేసులు నమోదు చేసి, రూ. 7 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఇంకా 16 మందిపై కేసులు నమోదు చేయాల్సి ఉందని, గంజాయి అక్రమ రవాణా లేదా అమ్మకాలు జరిపేవారి బంధువులు, స్నేహితుల ఆస్తులను కూడా జప్తు చేయడానికి ఈ చట్టం ద్వారా అధికారులకు హక్కులు ఉన్నాయని హెచ్చరించారు.వలస కూలీల ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది అక్రమ రవాణాదారులు 10 కిలోల చొప్పున గంజాయిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని పోలీసుల దృష్టికి వచ్చిందని, వలస కూలీలకు ఆశ్రయం కల్పించే యాజమాన్యాలు వారి ప్రవర్తనను, సామాన్లను పరిశీలించాలని కోరారు. ఎవరైనా గంజాయి కలిగి ఉన్నట్లు తెలిస్తే వెంటనే దగ్గర్లోని పోలీస్ స్టేషన్కు గానీ లేదా 1972కు గానీ సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఐజీపీ హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ మాట్లాడుతూ, ఆపరేషన్ విజయ్లో భాగంగా ఏలూరు రైల్వే స్టేషన్లో కోరమండల్ ఎక్స్ప్రెస్ సహా ఒడిశా నుండి వచ్చే రైళ్లలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.ఇప్పటివరకు ఏలూరు జిల్లాలో 20 కేసులలో 700 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 45 మంది నిందితులను అరెస్టు చేసి, 11 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. జిల్లావ్యాప్తంగా 'డ్రగ్స్ బ్రో' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహించినట్లు తెలిపారు. ఎవరైనా తమ చుట్టుపక్కల గంజాయి అమ్ముతున్నా లేదా సేవిస్తున్నా, దాని వివరాలను 1972కు గానీ, డయల్ 112కు గానీ, లేదా వాట్సాప్ నెంబర్ 9550351100కు గానీ సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ పునరుద్ఘాటించారు.తల్లిదండ్రులకు ఎస్పీ విజ్ఞప్తిఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తల్లిదండ్రులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. తమ పిల్లలు గంజాయికి లేదా ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే, ఆ సమాచారాన్ని పోలీసులకు అందిస్తే వారి పిల్లలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తారనే అపోహలను వీడాలని కోరారు. అలాంటి పిల్లలకు డి-అడిక్షన్ సెంటర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడానికి పోలీసులు సహాయపడతారని హామీ ఇచ్చారు. అలాగే, మత్తు పదార్థాలు అమ్మేవారి సరఫరా చేసేవారి వివరాలను సేకరించి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీలలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ధనరాజు గవర్నమెంట్ రైల్వే పోలీస్ డీఎస్పీ రతన్ రాజు లైన్ ఇన్స్పెక్టర్ ఎం బి దుర్గారావు గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. సైమన్ ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ బే బెన్నీ ఎస్ఐ ధనుష్ ఏఎస్ఐ వి.వి రత్నం తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటం మా ప్రధాన లక్ష్యం



**జగ్గయ్యపేట, జూల్కై 3 (తెలుగురాష్ట్రం విలేకరి):** స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో మున్సిపల్ ఆఫీసు నందు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధ్యక్షతన నియోజకవర్గ అభివృద్ధి కోసం సెక్టార్ వారీగా స్థూల ఆదాయాన్ని పెంచే విధానాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మండల స్థాయి, నియోజకవర్గస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చేయడం మన ప్రధాన లక్ష్యం. అగ్రికల్చర్, హార్టికల్చర్, యానిమల్ హస్బెండరీ, ఫిషరీస్ వంటి వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలి. పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్ అండ్ బి విభాగాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి పెట్టాలి. రెవెన్యూ, ఉపాధి హామీ, వెలుగు, హౌసింగ్ శాఖల అధికారులు సామాజిక–ఆర్థిక సమీకరణం కలిగించే విధంగా పథకాలను అమలు చేయాలి. విద్య, వైద్య, ఆరోగ్య విభాగాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలి. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి నిరంతర విద్యుత్ సరఫరా నిర్ధారించాలి. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను సాధించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే అన్నారు. అన్ని అధికారులు సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలు సూచించేలా పథకరూపకల్పన చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, ఎంపీడీవో నితిన్, ఎమ్మార్వో మనోహర్, ఎకాడమీషియన్ కుసుమ కుమారి, పెనుగంచిప్రోలు ఎండిఓ శ్రీను, స్వర్ణాంధ్ర విజన్ 2047 టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉండవల్లి సూర్యచంద్రానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ



**టీ.నర్సాపురం, జులై 3 (తెలుగురాష్ట్రం విలేకరి):** రాజుపోతేపల్లి గ్రామానికి చెందిన ఉండవల్లి సూర్యచంద్రం ఇటీవల గుండె కు సంబందించిన ఆపరేషన్ చేయించుకున్న విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న శీలం వెంకటేశ్వరావు ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కూమార్ ద్రుష్టికి తీసుకుని వెళ్లడంతో ఆయన స్పందించి లక్ష 17 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరావు ద్వారా అ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు పోతేపల్లి, సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ దావులూరి సూర్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దిపాటి కనకదుర్గారావు, సూరెడ్డి శేఖర్, కొల్లి బుజ్జియ్య, చిలకా బాలయ్య, చిలకా రామరావు, తాడేపల్లి బాలస్వామి, నత్తా నగరాజు, గుడిదల యేసు,మందపాటి జన్రాజ్ పాల్గొన్నారు.

## ట్రూ పాయింట్ పత్రిక ఎండీ అరెస్ట్ పై ఎమ్మెల్యే హర్షం



**జీలుగుమిల్లి, జులై 3(తెలుగు రాష్ట్రం విలేఖరి):** ఇటీవలే పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై అసత్య కథనాలు ఆరోపణలు చేసిన ట్రూ పాయింట్ పత్రిక ఎండీ పాదం మూర్తి నాయుడు పై పోలీసులు తీసుకున్న చర్యలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేశారు.పత్రికకు ఎటువంటి అనుమతులు లేకుండా బెదిరింపులకు పాల్పడిన పాదం మూర్తి నాయుడు కి కాలం చెల్లిందన్నారు.గౌరవ ప్రధానమైన పాత్రికేయ వృత్తిని అడ్డుపెట్టుకొని పలువురుపై అసత్య ఆరోపణలతో పాటు కథనాలను ప్రచురించి బ్లాక్ మెయిల్ పాల్పడటం నిజమైన జర్నలిజానికి మచ్చ తెచ్చే విధంగా ఉంటుందన్నారు. ఇటువంటి బ్లాక్మెయిలర్స్ వల్ల నిజమైన జర్నలిస్టులకు కూడా చెడ్డపేరు వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. సమాజంలో జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాగా ఉండాలని, మంచి మంచి సమస్యలను వెలికి తీసి సమాజానికి తోడ్పడాలని ఎమ్మెల్యే అన్నారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలకు తెరలేపితే ఎంతటి వారినైనా ఉపేక్షించమని, యూట్యూబ్ ఛానల్స్ వెబ్ పత్రికల్లో కూడా అసత్యాలను ప్రచురించడం మానుకోవాలని లేదంటే కటకటాల పాలవటం ఖాయమని ఎమ్మెల్యే అన్నారు. మీడియా అంటే అపారమైన గౌరవం అని అన్నారు.ప్రతిపక్షాలకు సంబంధించిన వ్యక్తులు అసత్య ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అటువంటి వారికి కూడా రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పటం ఖాయమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.ట్రూ పాయింట్ పత్రిక ఎండి మూర్తి నాయుడు పై పరువు నష్టం ధావాకు కూడా రంగ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

## తొండవరం గ్రామంలో సుపరిపాలన ప్రచార కార్యక్రమం

### పాల్గొన్న ఎంపీ హరీష్, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, కో కన్వీనర్ మోకా ఆనంద సాగర్



**అంబాజీపేట, జూలై 3 (తెలుగు రాష్ట్రం విలేకరి):** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం తొండవరం గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు ప్రచార కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు.పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం,నియోజకవర్గ కో కన్వీనర్ మోకా ఆనందసాగర్ లతో కలసి ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ ప్రజలతో మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో గాని అభివృద్ధిలో కానీ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని మరియు ప్రజలు ఏమైనా సలహాలు ఇస్తే తెలుసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుసుకోవడం కోవడమే కార్యక్రమ ఉద్దేశం అన్నారు.జగన్ అమ్మఒడి ఇంట్లో ఒకరికి మాత్రమే ఇచ్చారని కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలు తల్లికి వందనం చెల్లించామన్నారు.హామీల అమలులో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేశామన్నారు.కేంద్ర ప్రభుత్వం వేసే డబ్బులతో పాటు రైతులకు అన్నదాత సుఖీభవ అమలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు.సంక్షేమాన్ని అభివృద్ధిని ప్రజలకు సమపాలల్లో ప్రజలకు అందిస్తామని ఎంపీ హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డి వి సత్యనారాయణ, గుడాల ఫణి, చిన్నం బాల విజయరావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, పెదపూడి శ్రీనివాసరావు, పితాని కేశవ, కొప్పినీడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యునిగా వేమా



**అంబాజీపేట జూలై 3 (తెలుగు రాష్ట్రం విలేకరి):** డా బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నగరం మాజీ శాసనసభ్యులు మానేపల్లి అయ్యాజీ వేమా జాతీయ బిజెపి కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈయన బిజెపి పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్త నుండి శాసనసభ్యునిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బిజెపి పార్టీ ఉప నాయకునిగా ప్రస్తుతం బిజెపి పార్టీ ఉప అధ్యక్షునిగా కొనసాగుతున్నారు.
అంచెలెంచులు గా ఎదిగి నేడు జాతీయ బిజెపి పార్టీ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికవ్వటం పట్ల రాష్ట్ర బిజెపి కార్యవర్గానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాకు చెందిన వేమా కు ఈ పదవి రావడం పట్ల డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, మండల బిజెపి పార్టీ నాయకులు కముజు శ్రీనివాసరావు, చందు ఆకెళ్ళ సూరిబాబు అభిమానులు ఈయనను అభినందించారు.

## పాండురంగ స్వామి ఆలయానికి రేకు షెడ్డు బహుకరణ



**పోలవరం జులై 3 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** పోలవరం గ్రామంలో సుప్రసిద్ధ పాండురంగ స్వామి ఆలయం భక్తులకు ఆరాధ్య దైవం. గత మూడు దశాబ్దాలుగా ఈ కొండపై ఉన్న ఆలయాన్ని దర్శించుకోవడానికి భక్తులు వందల సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే, ఆలయానికి వచ్చే భక్తులకు ఒక పెద్ద సమస్య ఉండేది ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడానికి లేదా విశ్రాంతి తీసుకోవడానికి సరైన నీడ లేకపోవడం. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలతో వచ్చే భక్తులు ఈ సమస్యతో మరింత ఇబ్బంది పడేవారు. ఈ పరిస్థితిని గమనించిన పోలవరం గ్రామానికి చెందిన ప్రముఖ వస్తువుడు కోటం. రాజు (రాంబాబు), భక్తుల కష్టాలను తీర్చడానికి ముందుకు వచ్చారు. తన స్వంత ఖర్చుతో ఆలయం ముందు ఒక విశాలమైన రేకుల షెడ్డును ఏర్పాటు చేయించారు. ఈ షెడ్డు ఇప్పుడు భక్తులకు ఎండ, వానల నుంచి రక్షణ కల్పిస్తూ విశ్రాంతి తీసుకోవడానికి అనువైన స్థలంగా మారింది. రాంబాబు దాతృత్వం భక్తుల ప్రశంసలు అందుకుంటోంది. ఆయన చేసిన ఈ సహాయం ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని స్థానికులు కొనియాడుతున్నారు. నిస్వార్థ సేవతో భక్తులకు అండగా నిలిచిన రాంబాబు దాతృత్వం మరెందరికో ఆదర్శం కావాలని ఆశిద్దాం.

## పెరుగుతున్న గోదావరి నీటిమట్టం



**పోలవరం, జులై 3 (తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం ప్రాజెక్టు స్పిల్వే నుంచి 1,06,975 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు జలవనరుల శాఖ అధికారులు బుధవారం తెలిపారు. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు ఉప నదులు, కొండవాగుల నీరు గోదావరిలో కలిసి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ వస్తోంది. అదనంగా వస్తున్న జలాలను ప్రాజెక్టు స్పిల్వే 48 గేట్లు, స్లూయిజ్ గేట్ల నుంచి దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఎగువున 27,160 మీటర్లు, దిగువున 18,000 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్కు ఎగువున 27,250 మీటర్లు, దిగువ కాఫర్ డ్యాంకు దిగువున 16,100 మీటర్లు, ఎగువ, దిగువ కాఫర్ డ్యాముల మధ్య 16,000 మీటర్ల నీటిమట్టం నమోదయ్యింది. పోలవరం ప్రాజెక్టు దిగువున గోదావరి నీటిమట్టం 5.17 మీటర్లు నమోదైందని, ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నిలకడగా ఉందని సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష దేవి



**రాజవొమ్మంగి, జూలై3 (తెలుగురాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి గ్రామంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కూటమి పార్టీల శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సుపరిపాలన తొలి అడుగు సంబంధించిన కరపత్రాలతో డోర్ టూ డోర్ తిరిగి పథకాలపై ప్రజలకు అందుతున్న తీరును అడిగి తెలుసుకొని గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది "సుపరిపాలన తో పాటు సూపర్ కూడా అని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల పై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడప గడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని ప్రజలకు చాటి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో జీసిసి డైరెక్టర్ గొర్లె సునీత, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన సావిత్రి, మోహన్, షేక్ బాబ్జి, పి సత్తిబాబు, శెట్టి మధు తదితరులు కూటమి పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ మోసంతో పోగొట్టుకున్న డబ్బులు బాధిత మహిళకు వెనక్కి ఇప్పించిన జిల్లా ఎస్పీ



**ఏలూరు, జూలై 3(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** జిల్లా ఎస్పీ కె.మ్ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు ఏలూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ కేసు బాధిత మహిళ పోగొట్టుకున్న రూ. 2,56,000/- మొత్తాన్ని పోలీసులు తిరిగి ఆమెకు అందజేశారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాధిత మహిళకు డబ్బును జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు.బాధిత మహిళ సోషల్ మీడియాలో వచ్చిన వాట్సప్ టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా ఆకర్షితమై, ట్రేడింగ్, బిట్కాయిన్, క్రిప్టోకరెన్స్ లాంటి పేర్లతో ఎక్కువ లాభాలు వస్తాయనే ఆశతో డబ్బులు పెట్టుబడి పెట్టింది.ఈ ప్రక్రియలో రూ. 2,56,000/- మోసపోయిన ఆమె వెంటనే 1930 నంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా ఏలూరు 2 టౌన్ పోలీసులు ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ఎస్ఐ మధు వెంకటరాజా డిస్ట్రిక్ట్ సైబర్ సెల్ సహకారంతో ఫ్రాడ్ను గుర్తించి బాధితురాలికి డబ్బు తిరిగి ఇప్పించడం జరిగింది.సోషల్ మీడియా ప్రకటనలపై నమ్మకం ఉంచి మోసపోయామని కానీ జిల్లా ఎస్పీ తక్షణం స్పందించి మా సమస్యను పరిష్కరించి, మా డబ్బును మాకు తిరిగి అందించారని ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని బాధితురాలు పేర్కొన్నారు.ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా వచ్చే నకిలీ ఇన్వెస్ట్మెంట్ స్కీమ్స్కి ఎవ్వరూ బలికాకూడదు. అసలు లేనివాటి మీద ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే ప్రకటనలు అన్ని నకిలీ కావచ్చు.మీ వద్ద ఇలాంటి సందేహాస్పద లింకులు, గ్రూపులు, సమాచారం ఉంటే వెంటనే 1930 నెంబర్ లేదా దగ్గర పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వండని బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు. ప్రతి రూపాయి మిమ్మల్ని రక్షించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు.

## నిరాహార దీక్ష విరమించిన లక్ష్మణరావు



**ఏలూరు, జూలై 3(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** చాట్రాయి మండలంలోని చీపురుగూడెం గ్రామంలో కృష్ణ మిల్క్ యూనియన్ రైతులకు లెక్కలు చెప్పట్లేదు అని పాల కేంద్రంలో అవినీతికి పాల్పడిన అధ్యక్షులను సిబ్బందిని తొలగించాలని రైతుల తరపున నిరాహార దీక్ష చేపట్టిన బొట్టు లక్ష్మణరావు బుధవారం తన దీక్షను విరమిస్తున్నట్లు ప్రకటించారు. తన దీక్షకు స్పందించి కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ రామాంజనేయులు ప్రస్తుత అధ్యక్షుడిని తొలగించి కొత్తవారిని ఎన్నుకోమని పాల కేంద్రంలో పనిచేస్తున్న ఇద్దరినీ తొలగించి కొత్తవారిని నియమించుకొనుటకు అంగీకరించినట్లు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఫోన్ చేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన మీదట దీక్ష విరమించటం జరిగిందనిబొట్టు లక్ష్మణరావు తెలిపారు.

# స్పాట్ ఫిక్సింగ్ కేసులో జైలుకు వెళ్లిన ఆటగాడికి
# ముంబై జట్టు తరపున కీలక బాధ్యత

**స్పాట్ ఫిక్సింగ్ కేసులో జైలుకు వెళ్లిన ఆటగాడికి ముంబై జట్టు తరపున కీలక బాధ్యత వచ్చింది. అతన్ని ఒక జట్టుకు ప్రధాన కోచ్‌గా నియమించారు. ఈ నిర్ణయంతో క్రికెట్ అభిమానులు షాక్ అవుతున్నారు. ఇప్పుడు ఈ ఆటగాడు కోచింగ్ రూపంలో తన కొత్త ఇన్నింగ్స్‌ను ప్రారంభించబోతున్నాడు.**



2013 ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ కేసులో దోషిగా తేలి, క్రికెట్ నుంచి దాదాపు 7 ఏళ్లు నిషేధానికి గురైన స్పిన్నర్ అంకిత్ చవాన్‌ను ముంబై క్రికెట్ అసోసియేషన్ అండర్-14 జట్టుకు ప్రధాన కోచ్‌గా నియమించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ నియామకంపై క్రికెట్ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### అంకిత్ చవాన్ నేపథ్యం..

ముంబైకి చెందిన ఎడమచేతి వాటం స్పిన్నర్ అంకిత్ చవాన్, 2013లో ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ కేసులో శ్రీశాంత్, అజిత్ చండీలాతో పాటు అరెస్టయ్యాడు. అప్పట్లో రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున ఆడుతున్న చవాన్‌పై బీసీసీఐ జీవితకాల నిషేధం విధించింది. అయితే, 2021లో బీసీసీఐ అంబుడ్స్‌మన్ అతనిపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. తన తప్పును అంగీకరించి, పశ్చాత్తాపం వ్యక్తం చేయడంతో పాటు, ముంబై క్రికెట్ అసోసియేషన్ సిఫార్సు మేరకు బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. క్రికెట్ కెరీర్ ప్రారంభంలో ముంబై రంజీ జట్టుకు కీలక స్పిన్నర్‌గా రాణించిన చవాన్, 2012-13 సీజన్‌లో ముంబై 40వ సారి రంజీ టైటిల్‌ను గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. పంజాబ్‌పై ఒకే ఇన్నింగ్స్‌లో 23 పరుగులకు 9 వికెట్లు తీసి సచిన్ టెండూల్కర్ ప్రశంసలు పొందాడు.

### కోచింగ్ పాత్రలో చవాన్..

అంకిత్‌పై 2013లో బీసీసీఐ జీవితకాల నిషేధం విధించగా, 2021లో దానిని 7 సంవత్సరాలకు తగ్గించింది. ఆ తర్వాత, అంకిత్ 2023లో క్లబ్ క్రికెట్‌లోకి తిరిగి వచ్చాడు. ముంబైలోని కర్ణాటక స్పోర్ట్స్ క్లబ్ తరపున క్రికెట్ ఆడటం మొదలెట్టాడు. దీంతో పాటు, క్రికెట్ కోచింగ్ కోసం లెవల్-1 పరీక్షలో పాస్ అయ్యాడు. ఆ తర్వాత, ఎంసీఏ అతన్ని ముంబై అండర్-14 జట్టుకు ప్రధాన కోచ్‌గా చేసింది. ముంబై అండర్-14 జట్టుకు ప్రధాన కోచ్‌గా నియమితులు కావడం అతని కెరీర్‌లో ఒక కొత్త మలుపు అని చాలా మంది భావిస్తున్నారు. యువ క్రికెటర్లకు మార్గదర్శకత్వం వహించే అవకాశం అతనికి లభించింది. అతని నియామకం పట్ల కొంతమంది క్రికెట్ అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేయగా, మరికొందరు "రెండో అవకాశం" ఇవ్వడం సరైనదేనని కామెంట్లు చేస్తున్నారు.

### వారికి కీలక బాధ్యత..

ముంబై క్రికెట్ అసోసియేషన్ కూడా దేశీయ సీజన్ కోసం కోచ్, సెలెక్టర్ల నియామకాలను ప్రకటించింది. ఓంకార్ సాల్వి ముంబై రంజీ జట్టు ప్రధాన కోచ్‌గా కొనసాగనున్నారు. ఓంకార్ నాయకత్వంలో జట్టు బాగా రాణించింది. భారత మాజీ క్రికెటర్ సందీప్ పాటిల్‌ను కూడా సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా కొనసాగించారు.

# శుబ్‌మన్ గిల్‌ను అవుట్ చేయలేక.. ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎంతకు దిగజారారో చూడండి?

**బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా పటిష్ట స్థితిలోనే నిలిచింది. తొలి రోజు 5 వికెట్లు కోల్పోయినప్పటికీ.. కెప్టెన్ శుబ్‌మన్ గిల్ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. ఒక కెప్టెన్‌గా జట్టు కోసం ఎంతో విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. మరో వైపు కెప్టెన్‌కు మంచి సపోర్ట్ ఇస్తూ సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజా సైతం కీలకమైన ఇన్నింగ్స్ తొలి రోజు నాటౌట్‌గా నిలిచాడు. మొత్తం టీమిండియా తొలి రోజు 5 వికెట్ల నష్టానికి 310 పరుగులు చేసింది. కెప్టెన్ గిల్ 114, జడేజా 41 రన్స్ చేసి నాటౌట్‌గా ఉన్నారు. అయితే.. తొలి రోజు ఆటలో ఇంగ్లాండ్ బౌలర్లను గిల్ ఓ ఆటాడుకున్నాడు. గిల్‌ను అవుట్ చేసేందుకు ఇంగ్లాండ్ విశ్వప్రయత్నాలు చేసింది. కానీ, ఏదీ వర్క్ అవుట్ కాలేదు. చివరికి ఒక తప్పు చేసేందుకు కూడా వెనుకాడలేదు.**



ఇంగ్లాండ్ బౌలర్ బ్రైడన్ కార్స్ 34వ ఓవర్లో బౌలింగ్ వేసేందుకు వచ్చాడు. ఆ టైమ్‌లో శుబ్‌మన్ గిల్ స్ట్రైక్‌లో ఉన్నాడు. బౌలింగ్ వేసేందుకు రన్నప్ ప్రారంభించిన బ్రైడన్ కార్స్ బంతి వేసేందుకు పరిగెత్తుకుంటూ వస్తూనే ఎడమ చేతి వేలితో వేరే వైపునకు సైగ చేశాడు. ఇది బహుశా బ్యాటర్ దృష్టిని మరల్చడానికి కావచ్చు. బ్యాటర్ తన ఏకాగ్రత కోల్పోతే.. మిస్ షాట్ ఆడే అవకాశం ఉందని భావించి, కార్స్ ఇలా చేసి ఉంటాడనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే శుబ్‌మన్ గిల్ మాత్రం కార్స్ ట్రాప్‌లో పడలేదు. ఇలాంటి చాలా చూశాం అన్నట్లు.. సింపుల్‌గా పక్కకు తప్పుకున్నాడు. ఐపీఎల్ 2014 సందర్భంగా కూడా ఇలాంటి సంఘటన ఒకటి చోటు చేసుకుంది. కేకేఆర్ బౌలర్ ఆండ్రీ రస్సెల్ షేన్ వాట్సన్‌కు బౌలింగ్ చేస్తూ ఇలాంటి ప్రయత్నమే చేశాడు.

ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా అంత మంచి స్టార్ట్ లభించలేదు. ఇంగ్లాండ్ బౌలర్ క్రిస్ ఓక్స్ ఆరంభంలోనే కేఎల్ రాహుల్‌ను అవుట్ చేసి.. గట్టి షాకిచ్చాడు. ఆ తర్వాత కరుణ్ నాయర్ 31, రిషభ్ పంత్ 25 పరుగులు చేసి అవుట్ అయ్యారు. మరో ఎండ్‌లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ మాత్రం సూపర్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. 87 పరుగులు చేసి సెంచరీతో చేరువుగా వచ్చి అవుట్ అయ్యాడు. నితీష్ కుమార్ రెడ్డి కేవలం ఒక్క పరుగు మాత్రమే చేసి నిరాశపర్చాడు. ఆ తర్వాత కెప్టెన్ గిల్‌తో జడేజా జతకలిశాడు. మరో వికెట్ పడకుండా.. తొలి రోజును విజయవంతంగా ముగించారు. ఈ క్రమంలోనే గిల్ సెంచరీ పూర్తి చేసుకోగా.. జడేజా హాఫ్ సెంచరీకి చేరువగా వచ్చేశాడు. కాగా గిల్ తొలి టెస్టులో కూడా సెంచరీ చేసిన విషయం తెలిసిందే.

# ఇంగ్లండ్‌లో టీమిండియా
# వైభవ్ అరాచకం..



**వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో ఆడుతున్నాడు. అక్కడ తనలోని మరో కోణాన్ని చూపిస్తూ, భారీ సిక్సలతో రెచ్చిపోతున్నాడు. ఈ క్రమంలో జట్టుకు విజయాలు అందిస్తూ సంచలనంగా మారాడు. అండర్ 19 సిరీస్‌లోని మూడవ వన్డేలో కేవలం 14 పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ, ఆ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఏకంగా 24 మంది బ్యాటర్ల కంటే రెండు అడుగులు ముందున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.**

### సిక్సర్ల సునామీతో రికార్డుల మోత..!

భారత్ U19 వర్సెస్ ఇంగ్లాండ్ U19 మధ్య జరుగుతున్న యూత్ ODI సిరీస్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో అదరగొడు తున్నాడు. ముఖ్యంగా సిక్సర్లు కొట్టడంలోనూ, తన స్ట్రైక్ రేట్‌తో ప్రత్యర్థులను భయపెడుతూ దూసుకెళ్తున్నాడు. ఈ సిరీస్‌లో అతని ప్రదర్శన, గత రికార్డులను పరిశీలిస్తే ఎంత అద్భుతంగా రాణించాడో స్పష్టమవుతుంది. రెండు జట్ల మధ్య 5 వన్డే మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. కాగా, ఇప్పటికే 3 మ్యాచ్‌లు ముగిశాయి. ఆ 3 మ్యాచ్‌లలో మొత్తం 25 మంది బ్యాటర్లు క్రీజులో తమ బలాన్ని చూపించారు. వారిలో ఒకరు వైభవ్ సూర్యవంశీ. కానీ వైభవ్ సూర్యవంశీ దరిదాపుల్లో కూడా ఎవరూ లేకపోవడం గమనార్హం.

### సిక్సర్లు, స్ట్రైక్ రేట్‌తో అద్భుత ప్రదర్శన..

ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో యూత్ వన్డేలో వైభవ్ సూర్యవంశీ కేవలం 31 బంతుల్లో 86 పరుగులు చేసి భారత జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 6 ఫోర్లు, రికార్డుస్థాయిలో 9 సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ ఏకంగా 277.41గా నమోదైంది. కేవలం 20 బంతుల్లోనే తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఇది భారత U19 క్రికెట్‌లో రిషబ్ పంత్ (18 బంతుల్లో) తర్వాత రెండో అత్యంత వేగవంతమైన అర్ధశతకం. తన 86 పరుగులలో 78 పరుగులు బౌండరీలు, సిక్సర్ల రూపంలోనే వచ్చాయి. ఇది అతని విధ్వంసకర బ్యాటింగ్‌కు నిదర్శనం.

### రికార్డుల పరంపర..

**అత్యధిక సిక్సర్లు:** ఇంగ్లాండ్‌పై కొట్టిన 9 సిక్సర్లతో, వైభవ్ సూర్యవంశీ U19 వన్డేలలో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు మన్‌దీప్ సింగ్ (8 సిక్సర్లు) పేరిట ఉండేది.

**వేగవంతమైన అర్ధశతకం:** 20 బంతుల్లోనే అర్ధశతకం సాధించి, భారత U19 క్రికెట్‌లో రిషబ్ పంత్ తర్వాత రెండో వేగవంతమైన అర్ధశతకకారిగా నిలిచాడు.

**IPLలోనూ విధ్వంసం:** కేవలం U19 క్రికెట్‌లోనే కాకుండా, IPL 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన వైభవ్, 122 బంతుల్లో 252 పరుగులు సాధించి, 206.55 స్ట్రైక్ రేట్‌ను నమోదు చేశాడు. అతను 24 సిక్సర్లు కొట్టి, 20 ఏళ్ల లోపు వయసులో ఒక IPL సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రిషబ్ పంత్ రికార్డును సమం చేశాడు. పంత్ ఈ సిక్సర్ల కోసం 221 బంతులు ఆడితే, వైభవ్ కేవలం 122 బంతుల్లోనే ఈ ఘనత సాధించడం అతని పవర్-హిట్టింగ్‌కు నిదర్శనం.

### ఇతర బ్యాట్స్‌మెన్‌లతో పోలిక..

వైభవ్ సూర్యవంశీ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 179 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. అతని ప్రస్తుత సిరీస్ స్ట్రైక్ రేట్ 213.09. మిగిలిన ఏ భారత U19 బ్యాట్స్‌మెన్ కూడా సిక్సర్ల సంఖ్యలో లేదా స్ట్రైక్ రేట్‌లో వైభవ్ సూర్యవంశీకి దరిదాపుల్లో కూడా లేరు. అతని దూకుడైన ఆటతీరు, బౌండరీలు కొట్టే సామర్థ్యం, ముఖ్యంగా సిక్సర్లతో స్కోరు వేగాన్ని పెంచడం అతన్ని ప్రత్యేకంగా నిలబెడుతోంది. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇటువంటి అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తున్న వైభవ్ సూర్యవంశీ, భారత క్రికెట్‌కు ఒక గొప్ప ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు. అతని అసాధారణ బ్యాటింగ్ సామర్థ్యం, సిక్సర్లు కొట్టే నైపుణ్యం చూస్తుంటే, అతను త్వరలోనే సీనియర్ జట్టులో చోటు దక్కించుకునే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# జైస్వాల్ సెంచరీ మిస్.. రికార్డుకు 10పరుగుల దూరం..

**భారత ఓపెనర్ యశస్వి జైశ్వాల్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో మరోసారి అద్భుతంగా రాణించాడు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఇండియా తరపున జైశ్వాల్ కేవలం 107 బంతుల్లో 13 ఫోర్లతో 87 పరుగులు చేసి అదరగొట్టాడు. అయితే, చిన్న తేడాతో తను ఓ పెద్ద రికార్డును మిస్ చేసుకున్నాడు. యశస్వి జైశ్వాల్ 2000 టెస్ట్ పరుగుల మైలురాయిని చేరుకోవడానికి కేవలం 10 పరుగుల దూరంలో ఆగిపోయాడు. ఒకవేళ ఈ మ్యాచ్‌లో అతను ఆ మార్క్‌ను దాటి ఉంటే, అత్యంత వేగంగా 2000 టెస్ట్ పరుగులు పూర్తి చేసిన భారత ఆటగాడిగా హిస్టరీ క్రియేట్ చేసి ఉండేవాడు.**

ప్రస్తుతం జైశ్వాల్ తన కెరీర్లో తన 39వ టెస్ట్ ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. అతను 2000 పరుగుల మార్క్‌ను దాటి ఉంటే, రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్ ల రికార్డును అధిగమించి ఉండేవాడు. వీరిద్దరూ 40 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని చేరుకున్నారు. కేవలం 21 టెస్ట్ మ్యాచ్‌లలోనే, జైశ్వాల్ ఇప్పటికే 1990 పరుగులు సాధించాడు. ఇందులో 5 సెంచరీలు, 12హాఫ్ సెంచరీలు ఉన్నాయి. స్వదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అతని ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లలో తన ఎంట్రీ టెస్టుల్లోనే సెంచరీలను సాధించాడు.

యశస్వి జైశ్వాల్‌కు ఇంగ్లాండ్‌పై ఆడడం బాగా నచ్చినట్లుంది. లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్టులో సెంచరీ సాధించిన తర్వాత, రెండో టెస్టులో ఏకంగా 87 పరుగులు చేశాడు. గతేడాది ఇంగ్లాండ్ భారత్‌లో పర్యటించినప్పుడు కూడా జైశ్వాల్ ఆ సిరీస్‌లో అద్భుతంగా ఆడి, ఐదు మ్యాచ్‌లలో రెండు డబుల్ సెంచరీలు బాదాడు. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ బ్యాట్‌తో మరోసారి



ఆకట్టుకున్నప్పటికీ, సెంచరీని చాలా తక్కువ తేడాతో మిస్ చేసుకున్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో 87 పరుగుల వద్ద ఔటయ్యాడు.

కేఎల్ రాహుల్‌తో కలిసి ఓపెనింగ్ బ్యాటింగ్‌కు వచ్చిన జైశ్వాల్, రాహుల్ కేవలం 2 పరుగులకే క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో ఔట్ అవ్వడంతో బాధ్యతను తన భుజాల మీద వేసుకున్నాడు. స్కోరు 15 పరుగుల వద్ద రాహుల్ ఔటైనప్పటికీ, జైశ్వాల్ ఎటువంటి ఆందోళన లేకుండా ఆడాడు.

తను మొదట కరుణ్ నాయర్‌తో, ఆపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కీలక పార్టనర్ షిప్ బిల్డ్ చేశాడు. భారత్‌ను మంచి స్థితికి చేర్చాడు. జైశ్వాల్ దూకుడు ఆటతీరు ఇంగ్లాండ్ బౌలర్లను కలవరపెట్టింది. అయితే, 46వ ఓవర్‌లో స్టోక్స్ స్వయంగా బౌలింగ్‌కు వచ్చి మొదటి బంతికే వికెట్ తీశాడు. అతని మొదటి డెలివరీకే జైశ్వాల్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. జైశ్వాల్ 107 బంతుల్లో చేసిన 87 పరుగుల ఇన్నింగ్స్‌లో 13 బౌండరీలు ఉన్నాయి. డే 1లో భారత్ మంచి స్కోరు సాధించడంలో జైశ్వాల్ కీలక పాత్ర పోషించాడు.

తెలుగురాష్ట్రం దినపత్రిక




# రామాయణ 'గ్లింప్స్' విడుదల

నితేశ్ తివారీ దర్శకత్వంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటించిన 'రామాయణ' గ్లింప్స్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. 'ముల్లోకాలను త్రిమూర్తులు పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు, విష్ణువు.. రక్షించే దేవుడు, శివుడు.. అంతం చేయగలిగే దేవుడు. కానీ, వారు సృష్టించిన మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురు తిరిగినప్పుడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5 వేల సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలు ఆరాధించేది. ఇది ఒక అమరమైన ఇతిహాసగాథ' అంటూ గ్లింప్స్‌ను పంచుకుంది. ఈ సినిమాలో లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ దేవోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ఇప్పుడు పేరు మార్చలేం : ప్రవీణ్ నారాయణ్



కొన్ని రోజులుగా మలయాళ చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' పేరు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరించడం, పేరు మార్చుకోవాలని సూచించడం పలు వివాదాలకు దారి తీసింది. అత్యాచార బాధితురాలి నేపథ్యంలో తీసిన ఈ సినిమాకు జానకి అనే పేరు పెట్టడాన్ని బోర్డు తప్పు పట్టింది. తాజాగా ఈ అంశంపై ఆ చిత్ర దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ స్పందించారు. చిత్రం చివరి దశలో ఉందని పేరు మార్చడం కష్టమని అన్నారు. 'జానకి అంటే సీతాదేవికి ఉన్న మరోపేరని అందరికీ తెలిసిన విషయమే. కానీ, ఈ పేరును ఎన్నో ప్రాంతాల్లో ఉపయోగిస్తారు. పైగా మేము ఈ సినిమాలో సీతాదేవిని ఎక్కడా కించపరచలేదు. ఎవరి మనోభావాలు దెబ్బతినే సన్నివేశాలు కూడా ఇందులో లేవు. బహుశా సెన్సార్ బోర్డు దీన్ని చూసే దృష్టికోణాన్ని మార్చుకోవాలని కోరుకుంటున్నాను. మేము ప్రస్తుతం దీని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాం. ఈ దశలో పేరు మార్చడం కష్టం' అని దర్శకుడు తెలిపారు. మరోవైపు దీనిపై అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ (ఎఎంఎంఎ) కూడా స్పందించింది. ఈ సినిమా విషయంలో సెన్సార్ తీరు హాస్యాస్పదంగా ఉందని పేర్కొంది. ఆ పేరును చిత్రంలో ఎన్నో డైలాగుల్లో ఉపయోగిస్తారని ఇప్పుడు మార్చుకోవడం ఎలా కుదురుతుందంటూ సెన్సార్ తీరును ఖండించింది. థ్రిల్లర్ కథాంశంతో ఈ చిత్రం రూపొందింది. సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తుందనేది ఉప శీర్షిక. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించారు. ఇందులో జానకిగా అనుపమ కనిపించనున్నారు. లాయర్‌గా ప్రముఖ నటుడు సురేశ్ గోపి నటించారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడంలో జాప్యాన్ని వ్యతిరేకిస్తూ నిర్మాతలు కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

# చరిత్ర గురించి చెప్పే చిత్రం హరిహర వీరమల్లు ..

**తుమ్మలపల్లి.రమేష్**



చరిత్ర గురించి చెప్పే ఇలాంటి సినిమా ఈ రోజుల్లో చాలా అవసరమని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. గురువారం హరిహర వీరమల్లు చిత్రం ట్రైలర్ ను జగ్గంపేట నాగేశ్వర థియేటర్ లో లాంచ్ చేశారు. దాంతో థియేటర్ వద్ద జనసేన నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి సందడి చేశారు. ఈ ట్రైలర్ కార్యక్రమానికి రమేష్ హాజరై పవన్ కళ్యాణ్ కటౌట్ కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ౌ% హరిహర వీరమల్లు ట్రైలర్ చాలా బాగుందని, చిత్రం విడుదలై భారీ విజయం చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో శ్రీ వీరాంజనేయ పిల్మ్స్ అధినేతలు, నియోజకవర్గ జన సైనికులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘాటీ' సినిమా విడుదల వాయిదా



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటించిన 'ఘాటీ' సినిమా విడుదల వాయిదా పడింది. గతంలో తనకు వేదం వంటి హిట్ ఇచ్చిన క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటిస్తుంది అనుష్క. యూవీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికి ఈ సినిమా నుండి రిలీజ్ అయిన గ్లిమ్స్ విశేషంగా ఆకట్టుకుంది. కాగా ఈ సినిమాను ఏప్రిల్ 18న విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేసారు మేకర్స్. కానీ షుట్ డిలే కారణంగా వాయిదా పడింది. అదే టైమ్ లో జులై 11న రిలీజ్ చేస్తామని అధికారకంగా ప్రకటించారు మేకర్స్. అందుకు తగ్గట్టే షుటింగ్ కూడా ఫినిష్ చేసారు. ఎట్టి పరిస్థితుల్లో చెప్పిన డేట్ కు వస్తామని తెలిపారు మేకర్స్. కానీ యూనిట్ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం సిజి పనులు పూర్తి కాలేదని ఇంకా పెండింగ్ ఉన్నాయని రిలీజ్ లోపు ఫినిష్ అవడం కుదరదని తెలిసింది. రిలీజ్ పోస్ట్ పోన్ అవుతుందని అందుకు సంబంధించి అధికారక ప్రకటన త్వరలోనే వస్తుందని తెలిపాయి. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఘాటీ నెక్స్ట్ రిలీజ్ ఎప్పుడో ఉంటుందో.నిర్మాతలు కొత్త విడుదల తేదీగా ఆగస్టు 27ను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# హరిహర వీరమల్లు ట్రైలర్ విడుదల

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా జులై 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబందం తాజాగా విడుదల చేసింది. ఈ సినిమాను ఏ ఎం రత్నం నిర్మిస్తున్నారు. పీరియాడిక్ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.






# నేడు ఓటీటీకి వస్తున్న కీర్తి సురేశ్ న్యూ మూవీ!

**అమెజాన్ ప్రైమ్ లో కీర్తి సురేశ్ మూవీ - కామెడీ డ్రామా జోనర్లో సాగే కంటెంట్**

**గ్రామీణ నేపథ్యంలో కథాకథనాలు - ఈ నెల 4వ తేదీ నుంచి స్ట్రీమింగ్**

తెలుగు .. తమిళ భాషల్లో కీర్తి సురేశ్ కి మంచి క్రేజ్ ఉంది. హిందీలోను గుర్తింపు తెచ్చుకుంది. కీర్తి సురేశ్ సినిమా ఏదీ దగ్గరలో లేదే అని ఆమె అభిమానులు అనుకుంటూ ఉండగా, 'ఉప్పుకప్పురంబు' సినిమా పోస్టర్స్ తో ఆమె సడన్ షాక్ ఇచ్చింది. సుహాస్ తో పాటు ఆమె ఈ సినిమాలో కనిపించనుంది. అసలు ఈ సినిమా ఎప్పుడు మొదలుపెట్టారు .. ఎప్పుడు పూర్తయింది అని అంతా ఆశ్చర్యపోతున్నారు. అయితే నిజంగానే ఈ సినిమాకి సంబంధించిన విశేషాలను వాయిదాల పద్ధతిలో రివీల్ చేసేంత సమయం లేదు. ఎందుకంటే ఈ సినిమాను 28 రోజులలోనే పూర్తి చేశారు. ఇది ఈ సినిమా టీమ్ చెప్పిన మాటనే. ఈ సినిమా కోసం సుహాస్ 20 రోజులు .. కుర్తి సురేశ్ 18 రోజులు మాత్రమే కేటాయించారట. పక్కా ప్లానింగ్ తో పూర్తి చేశాం .. అవుట్ పుట్ గురించిన డౌటే అవసరం లేదంటుంది టీమ్. ఈ సినిమాను నేరుగా 'అమెజాన్ ప్రైమ్' లో విడుదల చేయనున్నారు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది. ఈ నెల 4వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ మొదలు కానుంది. రాధిక నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమాకి, ఐవీ శశి దర్శకత్వం వహించాడు. గ్రామీణ నేపథ్యంలో కామెడీ డ్రామాగా రూపొందిన ఈ సినిమా, ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందనేది చూడాలి మరి.

# ఆ ఘనత సాధించిన తొలి భారతీయ నటిగా దీపికా



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగు పెట్టినప్పటి నుంచే దీపికా బ్యాక్ టూ బ్యాక్ హిట్లతో తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఈ మధ్య వరుస వివాదాల్లో చిక్కుకుంటున్న దీపిక ఇప్పుడు ఓ గొప్ప ఘనతను అందుకున్నారు. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తన నటనతో ఎంతో మంది అభిమానుల్ని సొంతం చేసుకున్న ఆమె అరుదైన గౌరవం పొందారు.హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్2026కు దీపికా పదుకొణె ఎంపికయ్యారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ను ఇచ్చింది. మోషన్ పిక్చర్స్ విభాగంలో దీపికా ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. అయితే ఈ గౌరవమందుకున్న ఫస్ట్ ఇండియన్ యాక్టర్ దీపికా పదుకొణెనే కావడం విశేషం. ఈ లిస్ట్ లో డెమి మూర్, ఎమిలీ బ్లంట్, రాచెల్ మెక్ఆడమ్స్, స్టాన్లీ టక్కీ లాంటి హాలీవుడ్ యాక్టర్లతో పాటూ దీపికా పేరు కూడా ఉండటంతో ఆమె ఫ్యాన్స్ చాలా గర్వపడుతున్నారు.హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026కు 35 మంది ప్రతిభావంతులను ఎంపిక చేయగా, అందులో దీపికా పదుకొణె కూడా ఒకరు. వినోద రంగంలో చేసిన అపారమైన కృషికి గానూ వీరిని ఎంపిక చేసినట్టు హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్లడించింది. అయితే దీపికా కేవలం యాక్టింగ్ తోనే కాకుండా తన స్పీచులతోనూ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ ఉంటారనే సంగతి తెలిసిందే.2018లో టైమ్స్ మ్యాగజైన్ రిలీజ్ చేసిన 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ జాబితాలో కూడా దీపికా చోటు దక్కించుకున్నారు. 2022లో ఫిఫా వరల్డ్ కప్‌ను ఆవిష్కరించి ప్రపంచం మొత్తాన్ని ఆకర్షించారు. 2023లో జరిగిన అకాడమీ అవార్డుల వేదికలో దీపిక ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ ను ఆడియన్స్ కు పరిచయం చేసిన సంగతి తెలిసిందే.ఇక దీపికా కెరీర్ విషయానికొస్తే 2006 లో ఇండస్ట్రీలోకి వచ్చిన దీపికా పదుకొణె 2017లో హాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఇక ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కనున్న సినిమాలో దీపికా హీరోయిన్ గా నటిస్తున్నారు. దీంతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రానున్న కల్కి2 సినిమాలో దీపికా ఓ కీలక పాత్ర పోషించనున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339